కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 3, జూన్ 2023 8 పేజీలు


## వికాస్ డిగ్రీ కళాశాల అధ్వర్యంలో జాబ్ మేళా



జాబ్ మేళా పోస్టర్ అవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ

2 లో..

**జాబ్ మేళా పోస్టర్ అవిష్కరించిన జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పట్టణంలోని వికాస్ డిగ్రీ కాళాశాల వారి అధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు.

## స్వరాష్ట్రంలో తెలంగాణ ముఖచిత్రమే మారింది

6వ పేజీలో...



## మెట్ట ప్రాంతంలో జలసిరులు

- జిల్లాలో 2 లక్షల 52 వేల 372 ఎకరాలకు సాగునీరు
- మధ్యమానేరు జలాశయం వద్ద అతిపెద్ద అక్వాహబ్
- సొంత జాగలో ఇండ్లను నిర్మించేకునేందుకు మూడు లక్షలు
- జిల్లాలో 1 లక్షా 21 వేల 142 మందికి పించన్లు పంపిణీ
- మధ్యమానేరు జలాశయం వద్ద అతిపెద్ద అక్వాహబ్
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు

*సిరిసిల్ల బ్యూరో, జూన్ 02, ప్రభాతవార్త :*

వేసవిలో సైతం మత్తడి దుంకుతూ అలుగెల్లుతున్న చెరువులు, ఎత్తిపోథల ప్రాజెక్ట్‌ల ద్వారా రిజర్వాయర్‌లకు వెళుతున్న నదీ జలాలు సాగునీటి రంగంలో మెట్ట ప్రాంతంలో సాదించిన అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కెటిఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



వివరాలు 2 లో..

## ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



వివరాలు 2 లో..







## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారు

*ధర్మపురి,ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరువాయి :**ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్ని ప్రజలందరూ సంతోషంగా జరుపు కుంటున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలోకి అడుగు పెడుతుందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూరిందని అన్నారు.రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ డిగ్రీ కళాశాల అధ్వర్యంలో జాబ్ మేళా

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



**మొదటి పేజి తరువాయి** :పట్టణంలోని వికాస్ డిగ్రీ కాళాశాల వారి అధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు.శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వికాస్ డిగ్రీ కాలేజి రుపొందించిన జాబ్ మేళ పోస్ట ర్లను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సిరిసిల్ల నిరుద్యోగ యువతి,యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సి పల్ మాట్లాడుతూ ఈ నెల 6 పద్మనాయక మండపంలో మెగ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మెగ జాబ్ మేళాలో 50కి పైగా కార్పొరేట్,జాతీయ, బహుళ జాతీయ కంపెనిలు 2000 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వవడం జరుగుతుందని అన్నారు.జాబ్ మేళా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. వివరాల కొసం 9912231731, 8374768684,9573748175 నెంబర్‌లలో వివరా లను తెలుసుకోవాలని అన్నారు.

# మెట్ట ప్రాంతంలో జల సిరులు

- సిరిసిల్లలో ఘనంగా శతాబ్ది ఉత్సవాలు ప్రారంబం
- మద్యమానేరు జలాశయం వద్ద అతిపెద్ద అక్వాహబ్
- రగుడు జంక్షన్ అభివృద్ధి..రెండవ బైపాస్‌లో సెంట్రల్ లైటింగ్

*సిరిసిల్ల బ్యూరో, జూన్ 02, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :**వేసవిలో సైతం మత్తడి దుంకుతూ అలుగెల్లుతున్న చెరువులు, ఎత్తిపోథల ప్రాజెక్ట్‌ల ద్వారా రిజర్వాయర్‌లకు వెళుతున్న నదీ జలాలు సాగునీటి రంగంలో మెట్ట ప్రాంతంలో సాదించిన అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కెటిఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ప్యాకేజీ 9,10,11,12ల ద్వారా 1 లక్షా 39 వేల 246 ఎకరాలు, శ్రీపాద ఎల్లంపల్లి, శ్రీ రాజరాజేశ్వర జలాశయం ద్వారా 55 వేల 980 ఎకరాలు, మైనర్, మీడియం ఇరిగేషన్ ద్వారా 57 వేల 146 ఎకరాలకు మొత్తం 2 లక్షల 52 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.



జలాశయాల నిర్మాణాలు పూర్తి కావడంతో ఇప్పటికే జిల్లాలో భూగర్భ జల మట్టం గణనీయంగా పెరిగిందన్నారు. రైతుబందు పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరు 10 విడతల్లో సుమారు 1 లక్షా 33 వేల 658 మంది రైతులకు 1139 కోట్ల రూపాయలను మందుస్తు పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. రైతు భీమా పథకం ద్వారా జిల్లాలో వివిద కారణాలతో మరణించిన 1803 మంది రైతుల కుటుంబాలకు 90 కోట్ల 15 లక్షల రూపాయలన భీమా పరిహారం అందించడం జరిగిందన్నారు. సెస్ ఆద్వర్యంలో వ్యవసాయ



బావులకు ప్రతినెల 27 కోట్ల రూపాయలు వెచ్చించి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర జలాశయం కేంద్రంగా 2 వేల కోట్ల భారీ పెట్టుబడితో 10 వేల మందికి ఉపాదినిచ్చేలా మద్యమానేరులో 366 ఎకరాల విస్తీర్ణంలో అతిపెద్ద అక్వాహబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే అక్వాహబ్ రంగంలో పేరున్న అమెరికాకు చెందిన పిపిన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. మిషన్ కాకతీయ పథకంలో మానేరు వాగుపైన అప్పర్ మానేరు, మద్యమానేరు మద్య 11, మూలవాగుపై 13 చెక్‌డ్యాంలు మొత్తం 24 చెక్‌డ్యాంలను 155 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో జిల్లాలో 1258 కోట్లను వెచ్చించి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తున్నట్లు కెటిఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరా పించన్ కింద ఇచ్చే మొత్తాన్ని పెంచిందని మొత్తం జిల్లాలో 1 లక్షా 21 వేల 142 మంది నిరుపేద కుటుంబాల్లోని వృద్దులు, వితం తువులు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడి కార్మికులకు ప్రతి నెల 25 ఓట్ల 75 లక్షల రూపాయలను పింఛన్ల కింద పంపిణీ చేస్తున్న ట్లు మంత్రి వివరించారు. జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిగా ఉన్న ఆసుపత్రి ఇపుడు 330 పడకలతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. కార్పోరేట్‌కు పరిమితమైన ఖరీదైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. వృద్దులు ఆత్వగౌరవంతో బతికేలా రాష్ట్రంలోనే ఎక్కడ లేని విదంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వృద్దుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. యాసంగి సీజన్‌లో 514 కోట్ల రూపాయల విలువైన 2 లక్షల 62 వేల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని 46 వేల 583 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. దళిత బంధు పథకంలో మొత్తం 206 మంది లబ్దిదారులకు యూనిట్ల గ్రౌండింగ్ చేసే పనులు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. అనేక రంగాల్లో దేశానికి, రాష్ట్రానికి సిరిసిల్ల ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. 7 కోట్ల 70 లక్షల రూపాయలతో రగుడు జంక్షన్ అభివృద్ధి, రెండవ బైపాస్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సిరిసిల్లతో సమాంతరంగా దక్షిన కాశీగా పేరుగాంచిన దార్మికక్షేత్రం వేములవాడను అద్యాత్మిక శోభ ఉట్టిపడేలా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. నేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు 2500 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆర్డర్‌లను ఇవ్వడం జరుగుతుందన్నారు. అపెరల్, గార్మెంట్



రంగంలో మహిళలకు ఉపాది కల్పించేందుకు టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 2500 మందికి పైగా మహిళలకు జూకి మిషన్ కుట్టు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పదవ వసంతంలోకి అడుగిడుతున్న చారిత్రక సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను ఈ నెల 22 వరకు పండుగ వాతవరణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు, పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, రైతు బందు సమితి జిల్లా అద్యక్షులు గడ్డం నర్సయ్యా, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్యా, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, అదరపు కలెక్టర్‌లు సత్యప్రసాద్, ఖిమ్యానాయక్, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ఆదేశాలు జారీ చేయడంతో అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ఒక ఛాలేంజ్ గా తీసుకోని ఈ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారు. ఈ ఉత్సవాలు జిల్లాల దశాబ్ది ప్రగతితో పాటు తెలగాణ ప్రస్థానాన్ని చాటేల పండుగ వాతవారణంలో వైభవోపేతంగా నిర్వహించాలని ప్రతి ఒక్క జిల్లాకు ఆదేశాలు అందాయి. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తొమ్మిది సంవత్సరాల అనతి కాలంలోనే దేశానికే ఆదర్శంగా పాలన కొనసాగిస్తూ 10వ వసంతంలోకి అడుగిడుతున్న చారిత్రక సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుండి 22 వరకు పండుగ వాతవరణంలో నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాగా 9 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలో చేసిన అభివృద్దిని ప్రజలకు తెలుపాలని ప్రభుత్వం 20 రోజుల కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే 20 రోజులు ప్రతి రోజు ఒక్కోక్క ప్రభుత్వ శాఖ నుండి కార్యక్రమం తీసుకోని అందులో ప్రజా ప్రతినిదులు , అధికారులు, కళాకారులు, ప్రజలు ప్రతి ఒక్కరిని బాగస్వామ్యం చేసి విజయవంతం చేసేల కృషి చేస్తున్నారు. 20 రోజుల కార్యక్రమాలు జూన్ 2 న పతకావిష్కరణ, అమరులకు నివాళితో ఉత్సవాలు ప్రారంభం, 3న




తెలంగాణ రైతు దినోత్సవం రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాదించిన విజయాలపై కార్యక్రమాలు, రైతులతో సహపంక్తి బోజనాలు. 4న పోలీస్ శాఖ వారిచే సురక్ష దినోత్సవం మరియు సంభందిత కార్యక్రమాలు, 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం, విద్యుత్ రంగంలో సాదించిన విజయాలపై కార్యక్రమాలు, సింగరేణి సంబరాలు, 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, ఇండస్ట్రియల్ ఐటి కాడార్‌లలో సభలు, 7న సాగునీటి దినోత్సవం, సాగానీటి రంగంలో విజయాలపై సభలు, 8, ఊరురా చేరువుల పండగా సాంస్కృతిక హేల, చేరువు కట్టలపై సభలు సహపంక్తి బోజనాలు, 9న తెలంగాణ సంక్షేమసంభరాలు, తెలంగాణ సంక్షేమ పథకాలపై లబ్దిదారులతో సభలు, 10న తెలంగాణ సుపరిపాళన దినోత్సవం పరిపాళన సంస్కరణల ద్వారా ప్రజలకు కలిగిన మేలు తెలియజేయు కార్యక్రమాలు, 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం కవి సమ్మేళనాలు, కవితల పోటీలు, 12, పోలీస్ శాఖ అధ్వర్యంలో తెలంగాణ రన్, 13న తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం, మహిళ ఉద్యోగులకు సన్మానం 14న తెలంగాణ వైద్య అరోగ్య దినోత్సవం, రాష్ట్రం లో వైద్య ఆరోగ్య రంగంలో జరిగిన విప్లవాత్మక అభివృద్ధిపై కార్యక్రమాలు నిమ్స్ దవఖాణకు సంఖుస్థాన, 15న తెలంగాణ పల్లే ప్రగతి దినోత్సవం తెలంగాణ పల్లెలు సాదించిన ప్రగతిపై కార్యక్రమాలు. 16న తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా సాదించిన ప్రగతిపై కార్యక్రమాలు, 17న తెలంగాణ గిరిజనోత్సవం గిరిజన గ్రామాల్లో కార్యక్రమాలు, 18, తెలంగాణ మంచినీళ్ల పండుగా, తాగునీటి రంగంలో సాదించిన విజయాలపై సభలు, 19న తెంగాణ హరితోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం, 20 తెంగాణ విద్య దినోత్సం విద్యారంగంలో తెంగాణ సాదించిన విజయాలపై సభలు, 21న తెంగాణ అద్యత్మిక దినోత్సవం , దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర మత ప్రార్ధన మందిరాల్లో వివిద కార్యక్రమాలు, జూన్ 22 న అమరుల సంస్కరణ తెలంగాణ వ్యాప్తంగా పల్లేపల్లేన పట్టణాలు, నగరాల్లో విద్యాలయాల్లో అమరులకు శ్రద్దాంజలి, హైద్రాబాద్‌లోని అమరుల స్మరక చిహ్నాం ప్రాంరంభించడం జరుగుతుంది. కాగా అయా కార్యక్రమాలు విజయవంతం చేయడానికి దికారులు, ప్రజాప్రతినిధులు అహర్నిశలు శ్రమిస్తున్నారు.

# 24 గంటల్లో పీచుపల్లి గ్రామానికి ఇరవై నాలుగు గంటల విద్యుత్

**ప్రభాతవార్త కథనానికి స్పందన**

**రోజంతా శ్రమించిన ట్రాన్స్‌కో సిబ్బంది, నిత్య కోతలకు ఇక సెలవ్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి అభినందించిన వైనం**






చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి గ్రామస్థులు ఏడాది కాలం పాటుగా నిత్య విద్యుత్ కోతలతో సతమతం అవుతూ నరక యాతన అనుభవిస్తున్న వైనంపై గురువారం రోజున ప్రభాతవార్త రాసిన కథనానికి స్పందించిన ట్రాన్స్‌కో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శుక్రవారం రోజున 24గంటల పాటు శ్రమించి, విద్యుత్ సరఫరా పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ పీచు లీల-సత్యనారాయణరెడ్డి తెలిపారు. గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వలన ఇన్ని రోజులు కోతలతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని గ్రామస్థులు అంటున్నారు. శుక్రవారం రోజంతా శ్రమించిన సిబ్బంది అవసరమైన స్థలంలో విద్యుత్ స్థంబాలతో బాటు లూజ్ లైన్‌లను సరిచేసి, లైన్ ఆగే విధంగా తగిన మరామ్మత్తులు చేసినట్లు విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు, సిబ్బంది తెలిపారు. ఇక మీదట మండలంలోని ఇతర గ్రామాల మాదిరిగానే పీచుపల్లిలో కూడా 24గంటల పాటు విద్యుత్ సరఫరా, సింగిల్ ఫేజ్, త్రీఫేజ్ సర్వీస్ ఉంటుందని ఇందుర్తి, చిగురుమామిడి సెక్షన్ ఇంచార్జీ ఏఈ లక్కిడి రాజిరెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. గ్రామంలో శుక్రవారం రోజున నిత్య విద్యుత్ కోతలకు స్వస్తి పలికి, పీచుపల్లిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఏర్పాటు పట్ల గ్రామస్థులు, సర్పంచ్, ఎంపిటీసీ, ఉపసర్పంచ్, పాలక వర్గం హర్షం వ్యక్తం చేస్తూ విద్యుత్ అధికారులను, సిబ్బందిని అభినందిస్తున్నారు.

# వకీలుపల్లి గనిలో ప్రమాదం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో కంటిన్యూస్ మైనర్ సెక్షన్‌లో సైడ్ వాల్ కూలడంతో ప్రమాదం జరిగింది. శుక్రవారం మొదటి షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న జనరల్ మజ్దూర్‌లు నాయిని నగేష్, జనగామ నవీన్ సైడ్ ఈ ఘటనలో గాయపడ్డారు. వెంటనే వారిని సింగరేణి ఆసుపత్రికి తరలించగా, ప్రాథమిక వైద్యం చేసిన వైద్యులు నగేష్‌ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కేర్ ఆసుపత్రికి తరలించారు. నవీన్‌కు ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎఐటియుసి నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, బి.శ్యాంసన్ కార్మికులను ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకులు గని ప్రమాదంపై విచారణ జరిపి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని యూనియన్ తరుపున డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


ప్రభాతవార్త, ఇల్లందకుంట:



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో తెలంగాణ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్ల గడిచినా కొట్లాడిన వారికి కొలువులు లేవని, ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు భవిష్యత్ లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కల నెరవేరలేదని అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే పెట్రోల్ ధర రూ.60, డీజిల్ ధర రూ.40, గ్యాస్ ధర రూ.500గా చేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఏర్పాటు చేసిన వెంటనే వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌ను, తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబాలకు గౌరవ వేతనం రూ.25000, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంను అమలు చేస్తుందన్నారు. గతంలో లక్ష రూపాయల రుణమాఫీని ఏక కాలంలో చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని కాని ఇంత వరకు కేసిఆర్ రైతు ఋణమాఫి చేయలేదన్నారు. ఈ బీఆర్ఎస్, బీజేపి పార్టీల తీరు ఢిల్లీలో దోస్తి గల్లీలో కుస్తీ అనే విషయానికి కవిత లిక్కర్ స్కామ్ ఉదాహరణ అని అందుకే ప్రజలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోగం సాయిరాం, మురహరి చలపతి, బుర్ర శరత్, పరకాల అజయ్, అనిల్, పున్నం రాజశేఖర్, కొమురయ్య, రమేష్, సాయిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు నివాళి అర్పించిన జూలపల్లి జడ్పిటిసి

పెద్దపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ తానిపర్తి భాను ప్రసాద్ రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌లతో కలిసి ఆయన అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ కెసిఆర్ ఉద్యమ నాయకత్వంలో ఎంతో మంది పాల్గొని తమ ప్రాణాలకు సైతం తెగించి రాష్ట్రాన్ని సాధించుకున్నారని, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు.

# అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణ

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట**

పెద్దపల్లి, ప్రభాతవార్త



ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే నిరుద్యోగ సమస్య తీరుతుందనుకుంటే నిజం కాలేదని, పేద వారి బతుకులు మారుతాయనుకుంటే మరింత దయనీయంగా తయారయ్యాయని, పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భూషనవేని సురేష్ గౌడ్, కడార్ల శ్రీనివాస్, గోపగాని సారయ్య గౌడ్, బూతగడ్డ సంపత్, తూముల సుభాష్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొంకూరి అవినాష్, సర్వర్, కొమ్ము శ్రీనివాస్, నదీమ్, ఖాజా, గంగుల వెంకటేష్, వేముల రాజు, నాంసాని శ్రీనివాస్, హకీం తదితరులున్నారు.

# ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో అవతరణ దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు, గాంధీ విగ్రహం, పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, రెవెన్యూకార్యాలయంలో తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వంగ కరుణ, ఉపాధిహామి కార్యాలయంలో ఏపీఎం అరుణ, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు పాపాగారి వెంకలస్వామిగౌడ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం ఎదుట బిజెపి నాయకులు జాతీయ జెండాను ఎగురవశారు. కార్చక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గంట ఆశోక్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, నాయకులు గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, పత్తిస్వామిరాజ్, శ్రీనివాసు, మహేషుయాదవ్, అరవింద్‌గౌడ్, రమేష్, రవిగౌడ్, రాజిరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త



రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎల్కలపల్లి గేట్‌లో భూలక్ష్మి, మహాలక్ష్మి సహిత బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో శుక్రవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని గ్రామ దేవతను ఆయన వేడుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు బూర్ల శ్రీనివాస్, ముస్తాఫా, దూళికట్ట సతీష్, మానాల ప్రభాకర్, చితకారి సతీష్, బల్ల నాగరాజు, రామగిరి పటేల్, చిలుముల బాలక్రిష్ణ, ములుకుంట్ల సతీష్, దొంత శ్రీనివాస్, ఎండి.గౌస్ తదితరులున్నారు.

# కనుల పండువగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు





**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు ఎంతో మంది అమరులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. స్థానిక కోరుట్ల కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జీ అరుణ్‌కుమార్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వినోద్‌కుమార్, మున్సిపల్ ఆధ్వర్యంలో చైర్మెన్ అన్నం లావణ్యాఅనీల్, తహశీల్దార్ రాజేశం, ఎంపీడీఓలో నీరజ, పోలీసుస్టేషన్ ఎస్సై సతీష్, ఎమ్మార్సీ ఎంఈఓ నరేశం, ఆర్టీసీ డిపోలో డీయం ప్రసున్న కుమారీ, వెటర్నరీ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాదవ్‌రావులు జాతీయ పతకాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కార్యాలయ సిబ్బంది, వెటర్నరీ కళాశాల సిబ్బంది, బార్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...**

పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు బాటలు వేశారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో గొప్పవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, టీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణలతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....**

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు సూచనలతో టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు జాతీయ జెండా ఆవిష్కరించి, అమరవీరులకు



ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, నాయకులు సత్యనారాయణ, అయూబ్, రిజ్వాన్, అమరేందర్, నర్సయ్య, సత్యనారాయణ, నవీద్, శశి, నజ్జు, శంకర్, ఫయాజ్, అరుణ్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో...**

పట్టణంలోని బీజేపీ ఆధ్వర్యంలో 10వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక శ్రీవేంకటేశ్వర ఆలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ జెఎన్.వెంకట్ మాట్లాడుతూ మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది కానీ, తెలంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలు తీరలేవన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్‌రావు, మొలుమూరి రాజమురళి, పోతుగంటి శ్రీనివాస్, బింగి వెంకటేష్, ఉదయ్‌కుమార్, కలాల సాయిచంద్, రాజేందర్, వినోద్, ఓంప్రకాష్, మహేష్, వెంకటస్వామి, రాజ్‌కుమార్, ప్రవీణ్‌సింగ్, సాగర్, శివ, సంతోష్, శ్రీనివాస్, అక్మల్ తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కాంగ్రెస్ పార్టీ, బీజేపీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, ఎంపీటీసీలో ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, ఎంపీడీఓ జనార్ధన్, ఎంపీటీసీలు గంగరాజం, హైమవతిజలేందర్, ఆంజనేయులు, దేవేంద్రగంగారెడ్డి, ఎంపీఓ గంగాధర్, బీజేపీ నాయకులు వేంకటేశ్వర్‌రావు, మల్యాల మారుతి, బండ అంజయ్య, ప్రతాప్‌రెడ్డి, రామ్‌సింగ్, మహేష్, అశోక్, బాపురెడ్డి, జలేందర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో**

తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి 4కోట్ల ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మలి దశ ఉద్యమ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన సంఘటన స్వరాష్ట్ర సాధన కోసం తొలి ప్రాణ త్యాగం చేసిన కాసోజి శ్రీకాంతచారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, వైస్ చైర్మెన్ సోమ దేవేందర్, గ్రామసర్పంచ్ కంటె నీరజ సత్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు. .

# కోరుట్ల వార్త

## మిగిలిపోయిన అన్నం పంపిణీ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన పారిపెల్లి వెంకటస్వామి-పుష్పలత ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో అన్న మిగిలిపోయింది. ఈ విషయాన్ని సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు సమాచారం అందజేయగా, అట్టి ఆహారాన్ని నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో సేవాదళ్ సభ్యులు రిశిరేంవత్, జాప రాంనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి

**తహసీల్దార్‌కు వినతి**

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్టేషన్ ఎదురుగా వెలిసిన అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన 7వ వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు శుక్రవారం తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 200, 203, 204గల వ్యవసాయ భూమిలో నాల కన్వేంషన్, డిటిసిపి, పంచాయతీ అనుమతి లేకుండా అక్రమ వెంచర్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. కొంత మంది వ్యక్తులు సిరిలోగిల్లు అనే పేరుతో బ్రోచర్లు ప్రింట్ చేసి, ఎలాంటి అనుమతి లేకుండా ప్లాట్లను విక్రయిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన అట్టి వెంచర్‌పై చట్ట పరుమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

## కవితకు శుభాభినందనలు తెలిపిన కోలేటి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సచివాలయ ప్రాంగణంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా శుభాభినందనలు తెలియజేసి, తిరుపతి నుంచి తెప్పించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను, ప్రసాదాన్ని అందజేశారు.

## గోదావరి హారతి పోస్టర్ల ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



నిజామాబాద్ జిల్లా కందకుర్తిలో జూన్ 3న ప్రారంభం కానున్న గోదావరి హారతి యాత్ర ఉత్సవాల పోస్టర్‌ను గోదావరి హారతి జగిత్యాల జిల్లా యాత్ర ప్రముఖ్ నరేంద్ర పన్నీరు శుక్రవారం ఆవిష్కరించారు. కందకుర్తిలో ప్రారంభమై బాసర, మోర్తాడ్, గుమ్మిరాల, ధర్మపురి, కాళేశ్వరం, నాగారం మీదుగా భద్రచలం వరకు ఈ యాత్ర కొనసాగుతుందని నరేంద్ర తెలిపారు. గోదావరి నదీ జలాలు కలుషితం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై నదీ తీర ప్రాంతాల్లో చర్చాగోస్టులు నిర్వహించి, సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, హిందూ ఐక్యవేదిక అధ్యక్షుడు ఇందూరి సత్యం, బీజేపీ నాయకులు గుండేటి సంజీవ్, కళాధర్, రాములు, సంతోష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**కరీంనగర్ క్రైం ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో గల క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పోలీస్ శాఖ చురుకైన పాత్ర పోషిస్తోందన్నారు. అభివృద్ధి పనుల కోసం ఎలాంటి ఆటంకాలు జరగకుండా కమీషనరేట్ పోలీసులు పట్టిష్టమైన చర్యలతో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు ఫలితంగా ప్రజల రక్షణ, భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను అన్ని వర్గాల ప్రజలకు వివరించనున్నామని చెప్పారు. వివిధ శాఖలకు చెందిన అధికారుల



సమన్వయంతో రాష్ట్ర దశాబ్ది కార్యేక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి విభాగం పనితీరును ప్రజలకు వివరించడంతో పాటు ప్రజల సహకారంతో శాంతి పద్దతి పరిరక్షణ చర్యల్లో ముందుకు సాగుతామని చెప్పారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పురస్కరించుకొని నిర్వహించున్న కార్యక్రమంలో అన్ని స్థాయికి చెందిన అధికారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పోలీసులకు తమ వంతు సహాకారం అందిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

కమీషనరేట్ పోలీస్ కార్యాలయం (సీపీఓ)లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డిసిపి జి.చంద్రమోహన్ జాతీయ పతాకాన్ని ఎగురవేవారు. జాతీయ పతాకాలు ఎగురవేసివీన అనంతరం పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు అధికారులు, సిబ్బందికి సీటులన పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్.శ్రీనివాస్ (శాంతిభద్రతలు), జి.చంద్ర మోహన్ (పరిపాలన) ఎం.భీంరావు (సీఏఆర్) ట్రైనీ ఐపిఎస్ అధికారి మహేష్ బాబా సాహెబ్, ఎసిపిలు మదన్‌లాల్, సి.ప్రతాప్, అడ్మినిస్టేటివ్ అధికారి ఏఓ ముని రామయ్య, ఎస్బిఐ జి.వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్లు బి.సంతోష్‌కుమార్, వెంకటనర్సయ్య, తిరుమల్, ఆర్ఐలు మురళి, మల్లేశం, సురేష్, శేఖర్‌బాబులతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన సూపరిండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ సాధించుకున్నా...ఆశయాలు మాత్రం నెరవేరలేదు.

### టిడిపినాయకులు మహాంకాళి రాజన్న

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకున్నప్పటికీ ఆశయాలు మాత్రం ఇప్పటికీ నెరవేరలేదని టిడిపి నాయకులు మహాంకాళి రాజన్న పేర్కొన్నారు.తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో టవర్ సర్కిల్లో జాతీయ జెండా ఎగురవేసి అమరులను స్మరించుకొని అమరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ఎన్నో ఆశలతో 1200 మంది యువకుల విద్యార్థుల ప్రాణ త్యాగాలతో,సబ్బండ వర్ణాల ఒత్తిడితో ఇదే రోజున తెలంగాణ సాధించుకున్న తెలంగాణ ఆశయాలు నెరవేరలేదని,ఉద్యమ ద్రోహులు మాత్రమే అందలం ఎక్కారని అన్నారు.అభివృద్ధి జరగలేదు సరికదా రాష్ట్రంలో ఆస్తులు మాత్రం కెసిఆర్ పాలనలో అమ్మటం జరిగిందన్నారు.పెన్షన్లు సరైన సమయంలో పడటం లేదని,డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని,రైతు సబ్సిడీ బందు చేసి రైతుబంధు ఇస్తున్నారని, దళిత బంధు విషయంలో ఎమ్మెల్యే 40 శాతం లంచం



తీసుకుంటున్నారని స్వయంగా సిఎం కెసిఆర్ చెప్పారని అన్నారు.ఉద్యోగులులకు 1వ తారీఖున జీతాలు అందడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ మహాంకాళి రాజన్న,నాయకులు అక్కినపెల్లి కాశినాతం,ఒరగంటి భార్గవ్‌రామ్, యస్. విజయ్‌కుమార్, అడ్వకేట్ నక్క లక్ష్మణ్, జలేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనలో పెన్షనర్ల పాత్ర ఎంతో గొప్పది

### అధ్యక్షులు ఎల్ల గంగరాజం

జగిత్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర సాధనలో అన్ని వర్గాలతో సమానంగా పెన్షనర్లు చేసిన పోరాట ఫలితమే నేటి దశాబ్ది ఉత్సవాలను సంతోషంగా జరుపుకొంటున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఎల్ల గంగరాజం అన్నారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాత్రతో కదిలిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు తమ జగిత్యాల ఆఫీస్ ఎదుట తెలంగాణ జెండాను ఆవిష్కరించి ఆత్మవిశ్వాసంతో తెలంగాణ ప్రత్యేక నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు గంగరాజం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రతి ఒక్కరి ఆకాంక్ష అన్నారు.రాష్ట్ర సాధన ఉద్యమంలో పెన్షనర్లు తమ వయస్సును మరిచి రాష్ట్ర సాధనలో పాల్గొనాలని అన్నారు.ఇంతటి కష్టాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ గుర్తించారని అందుకే మన కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైన తట్టుకొని పెన్షనర్ల కోసం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం సభ్యులు రవీంధర్,ధరన్‌బాబు,మల్లికార్జున్,రవీంధర్,విట్టల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రెవెన్యూ జిల్లా కార్యవర్గంకు సన్మానం

జగిత్యాల,ప్రభాతవార్త :

ఇటీవల తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయిన రెవెన్యూ నాయకులను తెలంగాణ పెన్షనర్స్,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం జిల్లా రెవెన్యూ భవన్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్‌ను,జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌లను,కోశాధికారి చెలుకల కృష్ణ,తిరుమల రావులను,టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్‌లను టీ పెన్షనర్స్,సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాధ్యాక్షులు ఎండి యాకూబ్,వెలముల ప్రకాష్‌రావు,సత్యనారాయణ,నాయాబ్ తహాశీల్దార్ వినయ్ సాగర్,ట్రెసా,టీఎన్జీవో,పెన్షనర్స్ సీనియర్ సిటిజన్స్ రెవెన్యూ ఉద్యోగులు,వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు టిఎన్జీవోల సన్మానం

జగిత్యాల,ప్రభాతవార్త :



టిఎన్జీవోల జిల్లా శాఖ అధ్యక్షుడు భోగ శశిధర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారులను ఘనంగా సన్మానించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో టిఎన్జీవో జిల్లా భవన్ ముందు ఆ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరిపారు.భోగ శశిధర్ జెండా ఆవిష్కరించారు.అనంతరం జరిగిన వేడుకల్లో 1969 ఉద్యమకారుడు, అప్పట్లో ఉమ్మడి జిల్లా కలెక్టరేట్‌పై జెండా ఎగురవేసి,పలు ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించి,జైలు పాలయిన హరి అశోక్‌కుమార్‌ను,ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులు నాయకులు,పిసి హన్మంత్‌రెడ్డి,గౌరిశెట్టి విశ్వనాథం,వి.ప్రకాష్‌రావు,ఎండి యాకుబ్,రజాక్,మెతె గ్రామానికి చెందిన గంగారాంలను టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్ సంఘ ప్రతినిధుల చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ నాయకులు తిరుమలరావు,చెలుకల కృష్ణ,ఖాజీమ్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పేద యువతి పెళ్లికి చేయూత

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోచంపేట గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన రాచమల్ల తిరుపతి -జ్యోతి కూతురు నందిని వివాహానికి భగవాన్ శ్రీ సత్యసేవా సమతి జగిత్యాల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు.సామల్ల జమున,వారి కుమారుడు సామల్ల పవన్‌కుమార్ ఆర్థిక సహాకారంతో అమ్మాయి వివాహానికి ముఖ్య వస్తువులైన దాదాపు రూ.11 వేలు విలువ గల బంగారు మంగళ సూత్రం,వెండి మట్టెలు,పెళ్లిచీర,మంగళ హారతిసెట్,కన్యాదాన తాంబూలం,చెంబు,స్టీల్ బిందె,ప్లేట్లు,గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని అందించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేంధర్,చిటుమల్ల లక్ష్మినారాయణ,మహిళా సభ్యులు చిటుమల్ల జయశ్రీ,బట్టు శ్రీలత,అర్వపెల్లి వీణ,సామల్ల జమున,సామ రజిత,జిల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

బుగ్గారం,ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతకావిష్కరణ చేసిన బుగ్గారం మండల ఎంపిపి బాధినేని రాజమణి ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి,ఉద్యమాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు జరుపుకునే ప్రాముఖ్యత ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు బాధినేని రాజేంధర్,వైస్ ఎంపిపి జోగినిపల్లి సుచేందర్,గ్రామ సర్పంచ్ మూల సుమలత,బుగ్గారం మండల రైతు బంధు మండల కన్వీనర్ తాండ్ర సత్యనారాయణరావు,బుగ్గారం మండల ఎంపిపి కో ఆప్షన్ సభ్యులు రహామాన్ బుగ్గారం మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గాలపల్లి మహేష్,బుగ్గారం గ్రామ ఉప సర్పంచ్ రామకృష్ణ,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తిరుపతి,ఎపివో అబ్దుల్ మియా,సిరికొండ మాజీ దాసరి లచ్చయ్య,వివిధ శాఖలు అధికారులు మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపట్నంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సర్పంచ్ రాగం శంకరయ్య ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునివ్వడం ఎంతో సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి,ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్,వార్డు మెంబర్లు,కుంబాల రాజిరెడ్డి,కాసార ప్రవీణ్‌గౌడ్,కోలగాని గంగాధర్,అధికారులు,ప్రజాప్రతినిధులు,అంగన్వాడీ టీచర్స్,గ్రామ

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.తదనంతరం ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్,ఎంపిటిసి జమల్పురి రాజేశ్వరి,కెడిసిసిబి మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చంద్రమోహన్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్,మండల అధ్యక్షులు గాజుల అజయ్‌గౌడ్,వార్డు సభ్యుడు చిలువేరి ప్రసాద్,జమల్పురి రాజేంధర్,బిసి సెల్ అధ్యక్షులు కంచర్ల రవి,దోమకొండ నర్సయ్య,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మండల ఎంపిపి నక్క శంకరయ్య జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి శంకరయ్య మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలోకి అడుగు పెడుతుందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూరిందని అన్నారు.రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జలేంధర్,వైస్ ఎంపిపి సత్యం,,మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్లు,వైస్ చైర్మన్ లింగారెడ్డి,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్,అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## ఆకట్టుకున్న విద్యాశాఖ వినూత్న ఆవిష్కరణల స్టాల్

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలలో ఏర్పాటు చేసిన విద్యా శాఖ వినూత్న ఆవిష్కరణల స్టాల్ అందరినీ ఆకట్టుకుందని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ పరేడ్ మైదానంలో పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న ఆవిష్కరణ స్టాల్ చూపరులను విశేషంగా ఆకట్టుకున్నదని తెలిపారు. ఇందులో పలు ఉన్నత పాఠశాలలవిద్యార్థుల ఎగ్జిబిట్స్‌తోపాటు యువ ఆవిష్కర్తలు పాల్గొని తాము రూపొందించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనశాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావు, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలు సకూర అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శ జపాన్‌కు ఎంపికైన డి.హర్షిత, ఎం.పూజశ్రీలను పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆవిష్కరణ స్టాల్‌లో శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆవిష్కరణ స్టాల్‌లో పాల్గొన్న ఆవిష్కర్తలను డిఈవో కలెక్టరేట్‌లో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ న అధికారి బి.రవినందన్ రావు, విద్యార్థులు దాసరి హర్షిత, ముస్త్యాల పూజశ్రీ, జి.శివానీ, బి.క్రిష్ణవేణి, పి.అంజనీ సిద్దార్థ, యువ ఆవిష్కర్తలు బి.భగత్ ప్రశాంత్, జూపల్లి సాయి కిరణ్ రావు, గైడ్ టీచర్ సి.శివకృష్ణ, ఎం.నరేష్, హెచ్ఎం కె.శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఎం.శ్రీనివాస్ తదితరులున్నారు.

## 54 వ్యవసాయ క్లస్టర్‌లలో రైతు వేదికల కేంద్రంగా ఘనంగా రైతు దినోత్సవం నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ - ప్రతి రైతు వేదిక వద్ద ప్రత్యేక అధికారితో ఏర్పాట్ల పర్యవేక్షణ**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

జిల్లాలో ఉన్న 54 వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని రైతు వేదికలలో జూన్ 3న శనివారం రోజున రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జూన్ 3న నిర్వహించే రైతు దినోత్సవ వేడుకలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఉన్న 54రైతుల వేదికలను శుభ్రం చేసి, ల్యాండ్ లెవెలింగ్, ఫ్లెక్సీల ఏర్పాటు, టెంట్లు ఏర్పాటు, పూల డెకరేషన్ లైట్‌లతో అలంకరణ మొదలైన పనులు పూర్తి చేసి శనివారం రైతు దినోత్సవంకు సన్నద్ధం కావాలని తెలిపారు. శనివారం ఉదయం 8.30గంటలకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో రైతులు రైతు వేదికల వద్దకు బతుకమ్మ, బోనాలతో, డప్పు చప్పులతో ఊరేగింపుగా రావాలని, ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని, గ్రామాలలో రైతుల ఊరేగింపు వీడియోలు తీయాలని సూచించారు. రైతు వేదికలలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాల పాటు వ్యవసాయ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని గ్రామాల వారీగా రైతు బంధు, రైతు బీమా, 24గంటల ఉచిత విద్యుత్, పెరిగిన గోదాముల సామర్థ్యం, ధాన్యం కొనుగోలు మొదలగు వివిధ అంశాల ద్వారా రైతులకు అందించిన సహకారం వివరించాలని కలెక్టర్ తెలిపారు. జడ్పి చైర్మన్ కమాన్‌పూర్ గుండారం రైతు వేదిక వద్ద, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సుల్తానాబాద్‌లోని సుద్దాల, బ్రాహ్మణపల్లి, పాలితం రైతు వేదికల వద్ద, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక, అంతర్గాం మండలంలోని సోమనపల్లి రైతు వేదిక వద్ద రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. కలెక్టర్ ఎలిగేడు మండలంలోని దూళికట్ట క్లస్టర్ రైతు వేదిక వద్ద, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మంథని మండలంలోని ఏక్లాస్ పూర్, నాగారం రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.

# స్వరాష్ట్రంలో తెలంగాణ ముఖచిత్రమే మారింది

మొదటి పేజీ తరువాయి

*కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:*

అమరుల త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం పదేళ్ల ప్రాయంలోనే దేశానికే అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం పోలీస్ కమిషనరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం మంత్రి గంగుల స్వీకరించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఆస్థిత్వం కోసం జరిగిన పోరాటం బహు సుధీర్గమైనదని, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు కలిసి చేసిన ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రం ఏర్పటు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అనాడు తెలంగడాణ ఉద్యమ నేతగా చేసిన ఆమరణ దీక్ష చారిత్రాత్మకమైందన్నారు. ఆ పోరాట ఫలితం, నాయకత్వ పటిమవల్ల ఈరోజు తెలంగాణ సమాజం ఆత్మగౌరవంతో స్వయం ఆస్తిత్వంతో ఐశ్వర్యవంతంగా నిలదొక్కుకుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం సాగునీటి విస్తీర్ణం కోటి ఎకరాలకు చేరుకుందనడంలో సందేహం లేదన్నారు. తెలంగాణలో ప్రతి రైతు తమకు బంధువు దొరికాడని సంతోషిస్తున్నారని చెప్పారు. ఇరవై నాలుగు గంటల కరెంటు నదులన్నీ నీళ్ల ప్రవాహంతో తెలంగాణమంతా పచ్చని పర్యావరణం అయిందన్నారు. పంట దిగుబడులు పెరిగాయి. వృద్ధులకు ఆసరా అందుతుందని, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లతో తెలంగాణ ముఖచిత్రమే మారిందన్నారు.



### -సంక్షేమం, అబివృద్ధి:

విద్య వైద్య, ఆరోగ్య సంక్షేమం అన్ని రంగాల్లో స్వయం సిద్ధ రాష్ట్రంగా అప్రకటితంగా ముందుకు పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్లుదాటి పదోఏడులో అడుగుపెట్టామని అన్నారు. అందుకే దశాబ్ధి ఉత్సవ ఆవిర్భా పండులని జూన్ 2 నుండి 22 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఇరవై రోజులు వరుసగా రైతు దినత్సవం, సురక్షా దినోత్సవం, తెలంగాణ విద్యుత్ విజయోత్సం, తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, సాగునీటి దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ, తెలంగాణ సంక్షేమ సంబురాలు, తెలంగాణ సుపరిపాలన దినోత్సవం, తెలంగాణ సాహిత్య దినోత్సవం, తెలంగాణ రన్, తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం, తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం, తెలంగాణ పల్లెప్రగతి దినోత్సవం, తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం, తెలంగాణ గిరిజనోత్సవం, తెలంగాణ మంచినీళ్ల పండుగ, తెలంగాణ హరితోత్సవం, తెలంగాణ విద్యాదినోత్సవం, తెలంగాణ ఆద్యాత్మిక దినోత్సవం, అమరుల సంస్మరణ వంటి కార్యక్రమాలను నిర్వహించుకొబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం దశాబ్ధి కాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకున్నదని తెలిపారు. ప్రజాసంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ యావత్ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమన్నారు. మానవీయమైన దృకప్పథం, నిర్మాణాత్మకమైన ఆలోచన, దార్శనికమైన ప్రణాళికా రచన, పారదర్శకమైన పరిపాలన వీటన్నిటి మేలు కలయిక అయిన తెలంగాణ మోడల్ నేడు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు పొందుతుందన్నారు. ఆర్థిక మాంద్యం, కరోనా వంటి సంక్షభాలు ఎదురైనప్పటికి తట్టుకొని తెలంగాణ బలీయమైన ఆర్థిక శక్తిగా నిలబడగలిగిందన్నారు. సంక్షభ సమయాలలోనూ సమర్ధవంతమైన ఆర్థిక నిర్వహణ చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను భారీ ఎత్తున నిరాటంకంగా అమలు చేయగలగడం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండేదని, రాష్ట్ర ఏర్పాటుకు ముందు రెండేళ్లలో జీఎస్‌డిపి వార్షిక వృద్ధి రేటు 12 శాతం మాత్రమేనని, ఇది జాతీయ వృద్ధి రేటు అయిన 13.4 శాతం కంటే తక్కువ అని అన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థిక క్రమశిక్షణతో పటిష్టమైన కార్యాచరణ చేపట్టడం వల్ల జీఎస్‌డిపి క్రమేణా పెరుగుతూ వచ్చిందన్నారు. తెలంగాణ మోడల్ అభివృద్ధి యావత్ దేశంలోను రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రం సాధించిన ఆర్థిక వృద్ధికి మరేట కొలమానం తలసరి ఆదాయమని తెలిపారు. 2013-14 సంవత్సరంలో రూ.1,12,162 ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయం 2022-23లో రూ.3,08,732 వరకు చేరుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధాల రంగాలకు అప్పటి ప్రభుత్వాలు కేవలం రూ.7,994 కోట్ల నిధులు ఖర్చు చేయగా, రాష్ట్రం ఆవిర్భవించనప్పటి నుంచి 2023 జనవరి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.1,91,612 కోట్లు అంటే 20 రెట్లు అధికంగా ఖర్చు చేసిందన్నారు. కరీంనగర్ జిల్లాలో రైతుబీమా పథకం ద్వారా అగస్టు 15 నుంచి ఇప్పటి వరకు 2377 మంది రైతులకు రూ.118.85 కోట్లను భీమా రూపంలో అందజేసి రతైఉ కుటుంబాలకు ఆర్థికంగా చేయూత కల్పించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లాలో 76 రైతువేదికలను నిర్మించమని తెలిపారు. స్వరాష్ట్రంలో తెలంగాణ సాగునీటి రంగంలో స్వర్ణయుగాన్ని తలపిస్తుందన్నారు. భారీ మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామల మాగాణంగా మారి అన్నపూర్ణగా అవతరించి దేశానికే అన్నం పెడుతున్నదన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. అన్ని రంగాలకూ 24 గంటలపాటు నిరంతరాయంగా, వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. మిషన్ భగీరధ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి నల్లా ద్వారా సురక్షిత జలాలు సరఫరా అవుతున్నాయని అన్నారు. కలుషిత జలాల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందన్నారు. కరీంనగర్ జిల్లాలోని 494 గ్రామీణ ఆవాసాలకు 3 సెగ్మెంట్‌ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 33,720 మంది రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేలా ఐకేపీ, పిఏసిఎస్, డిసిఎంఎస్, హెచ్ఎసిఎ కేంద్రాలు 336లను ప్రారంభించడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.440.38కోట్ల విలువ గల 2,13,777.226 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2,78,411 ఫుడ్ సెక్యూరిటి కార్డులు ఉన్నాయని, 566 రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ



చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా జిల్లాలో 21 ఎల్‌పిజి గ్యాస్ ఎజెన్సీలు నుండి సింగిల్, డబుల్, దీపం, సిఎస్ఆర్, ఉజ్వల కనెక్షన్ ద్వారా 4,10,618 కనెక్షన్లు అందించడం జరిగిందాని తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో దళితజాతి నేటికి అంతులేని వివక్షకు, దాడులకు గురవుతూనే ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా దళితుల జీవితాల్లో కొంతమేరకు అభివృద్ధి చెందాయన్నారు. కానీ ఆ ప్రయత్నాన్ని దేశ పాలకులు ముందుకు తీసుకుపోలేదు. ఫలితంగా నేటికి దళితవాడలు వెనుకబాటుతనానికి, పేదరికానికి చిరునామాలుగానే ఉండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన దళితుల సమగ్ర అభ్యుదయం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రద్యేక శ్రద్ధ వహించి ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకమే దళిత బంధు అని అన్నారు. చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుదన్నారు. కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు 18,231 ఎస్సీ కుటుంబాలకు దళితబంధు ద్వారా రూ.1823 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య, విద్యను చేరువ చేస్తూ వైద్య సేవలను మరింత విస్తృత పరిచేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, అందులో భాగంగానే కరీంనగర్ జిల్లాకు ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులకు కొత్తపల్లిలో 7 కోట్లతో నిర్మానాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ధి ఉత్సవాల్లో జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, సిపి సుబ్బారాయుడు, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యాంప్రసాద్‌లాల్, సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలాస్, ట్రేని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపోపన, నగర మేయర్ వై.సునీల్‌రావు, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణారావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 17వ బెటాలియంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**- జెండాను అవిష్కరించిన బెటాలియం కమాండెంట్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని సర్ధాపూర్ నందు శుక్రవారం తెలంగాణ అవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం 17వ పోలీస్ బెటాలియంలో బెటాలియన్ కామాండెంట్ సుబ్రమణ్యం జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా బెటాలియం కమాండెంట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రత్యేకమైందని 10 వతెలంగాణ వార్షికోత్సవం అని అన్నారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం అయిను రోజులు అని అన్నారు. బెటాలియం అభివృద్ధి సిబ్బంది ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సిబ్బంది ప్రతి ఒక్కరు ఒక్కొక్కొ మొక్క నాటాలని అని చెట్టు ప్రగతికి మెట్టు అని పచ్చని ప్రకృతి కారణం అవుతాయని భావితరాలకు ఉపయోగకరమని అన్నారు.

**- ఉత్కృష్ట ,అతి ఉత్కృష్ట సేవ పథకాల అందజేసిన కమాండెంట్**

విధి నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు సిబ్బందికి సేవ పథకాలను కమాండెంట్ అందజేశారు. ఆర్ఎస్ఐ విజయ్ శంకర్ కి అతి ఉత్కృష్ట సేవ పథకం,ఏఆర్ఎస్ఐ అంజనేయులు ఉత్కృష్ట సేవ పథకం అందజేశారు. అనంతరం బెటాలియం సిబ్బంది అటవిడుప కొరకై నూతనంగా నిర్మించబిడినటువంటి షటిల్ కోర్ట్ వాలీబాల్ కోర్ట్‌లను సిబ్బంది తాగ్ర నీటి అవసరాల తీర్చడానికి 80 లీటర్ల వ్యాటర్ కూలర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బి శైలజ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

**- బిఆర్ఎస్ నాయకుల లెక్కకు లెక్క సరిచేస్తాం**

**- ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తొలివిడుత, మలివిడుత ఉద్యమాల్లో అనేక మంది ప్రజల ప్రాణాలను బలిదానం చేసుకోగా తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల ఆకాంక్షను గౌరవించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి అనాటి యూపిఏ ప్రభుత్వ చేర్మన్ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అంగీకరించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శు క్రవారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దకాలం కావటంతో సోనియాగాంధీకి కృతజ్ఞత సభను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తాము ఆనాడు ప్రభుత్వంలోని మ ంత్రివర్గం నుండి బయటకు రావటం జరిగిందన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసెంబ్లీలో తీర్మాణం చేసే అవకాశం తనకు దక్కటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాల మేరకు సాధించుకున్న తెలంగాణ నేడు కేవలం ఒకే కుటుంబం చేతిలో బంధీఅయిపోయిందన్నారు. నీళ్ల, నిదులు, నియామాకాల పేరుతో ఉద్యమం సాగిందో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత అవి అమలులోకి రాకుండా పోయాయన్నారు. మంథని నియోజకవర్గం ప్రజలకు పక్కనే గోదావరినది ఉన్నను దానినుండి ఒక్క చుక్క కూడ సాగునీటికి ఉపయోగం కావటం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్షకోట్లతో నిర్మాణం చేసినను దాని నుండి ఒక్కచుక్క నీరుకూడ ఇక్కడి రైతులకు ఉపయోగంలోకి రావటం లేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి 2టిఎంసి నీటిని ముత్తారం మండలంలోని శుక్రవారం పేట రిజర్వాయర్ కు తరలించటంతో ముత్తారం మండలంలోని రైతాంగానికి సాగునీరు పుష్కలంగా అందించామన్నారు. అదేవిదంగా చిన్న కాళేవ్వరం ప్రాజెక్టు ద్వార మూడు మండలాలకు సాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టగా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని నీరుగార్చిందాన్నరు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుపైన ఉప్పట్ల, దామెరకుంట గ్రామాల వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేయాలన్నారు. ఇక మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణను 3లక్షలకోట్ల లోటు బడ్జెట్‌గా మార్చివేశాడని, నియామాకాలు ఇంతవరకు జరగటం లేదన్నారు. ఇటీవల నోటిఫికేషన్ వేసిన గ్రూపు పరీక్ష ప్రశ్నపత్రాలు లీక్ కావటతో లక్షలాదిమంది నిరుద్యోగులు నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలనే అనేక రకాలుగా వేధిస్తున్నారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని అప్పుడు బిఆర్ఎస్ నాయకుల లెక్కకు లెక్క సరిచేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తొలివిడుత తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన వారిని మలివిడుత ఉద్యమంలో చురుగ్గా పాల్గొన ్న పలువురిని ఆయన సన్మానించారు. శ్రీదర్‌బాబు జన్మదినం సందర్భంగా రక్తదానం చేసి వారికి సర్టిఫికేట్లను అందించారు. మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పెండ్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు చొప్పరి సదానందం, దండు రమేశ్, జంజర్ల శేఖర్, శశిభూషణ్‌కాచే, ఎరుకల ప్రవీణ్, పేరవేన లింగయ్యయాదవ్, మంథని సత్యం, ఒడ్నాల శ్రీనివాస్, భండారి ప్రసాద్, అయేషా ఫాతిమా, మార్వాక నిహారిక, లైశెట్టి రజిత, పోలు రజిత శివతో పాటు మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు రంగం పేట, వన్‌పల్లి, గర్జనపల్లి, అడవిపదిర, మద్దిమల్ల, కంచర్ల తదితర గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తఫజుల్, మండల పరిషత్తుత కార్యాలయంలో ఎంపీపీ భూల, పోలీసు స్టేషన్‌లో ఎస్సై డుంబల నవత జాతీయ జండాను ఆవిష్కరించారు. భాజపా ఆధ్వర్యంలో గునుకుల దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ సంబరాలను నిర్వహించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకున్నారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని అధికారులు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అరుణ్‌కుమార్, సర్పంచి దినకర్, సాగర్, కరుణ, మల్లేశం, రజిత, భారతి తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాలను పురస్కరించుకొని తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పడగల మానస జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పది రోజుల పాటు జరగనున్న అవతరణ దినోత్సవ వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములై వేడుకలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, సూపరిండెంట్ విజయేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ అవిర్భావ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ అవిర్భావేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం తెలంగాణ అవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధి చౌక్‌లో జాతీయ జెండాను పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అవిష్కరించారు.అనతంరం సోనియాగాంధి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు.తొలి ఉద్యమం నుంచి రాష్ట్ర సాధన కొసం పని చేసిన నాగుల సత్యనారయణ,మాణిక్‌రావు లక్ష్మినారయణ,విజిగే భూమాయ్యలన శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్ల అధ్యక్షురాలు కాముని వనిత, ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాల్ రాజ్, సూర దేవరాజ్, సాహెబ్ మాజి కౌన్సిలర్ స్వరుప చోప్పదండి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

**- బిజేపి అధ్వర్యంలో అవిర్బావ వేడుకలు**

తెలంగాణ అవిర్భా వేడుకలను భారతీయ జనతపార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం జాతీయ జెండాను పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు అడెపు రవీందర్‌ను శాలువతో సత్కారించారు.ఈ కార్యక్రమంలో శ్రీలం రాజు, గౌడ వాసు, నవీన్ యాదవ్, దాసరి శ్రీనివాస్, శిరస్వాల్ కైలాస్, నరేష్ గాజుల సదానందం ఉరగోండ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అర్ఐ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకటాపుర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నర్సయ్య కూతురి పెళ్ళి చేయలేని నిస్సహాయా స్థితిలో ఉన్నడాని విషయం తెలుసుకొని వెంటనే స్పందించి ఏఆర్ హెడ్ కార్టర్స్‌లోని కార్యాలయంలో నర్సయ్యకు అర్ఐ కుమారస్వామి అడ్మిన్ తన వంతు సహాయంగా పెళ్లి ఖర్యుల కోసం 10వేల రుపాయలు అందించి మానవ్వతం చాటుకున్నారు.

# అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంధర్భంగా రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.లొంక కేసారం లో సర్పంచ్ ఎండి. మంజూర్, నాగేపల్లి లో సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్,పన్నూర్ లో అల్లం పద్మ తిరుపతి,అదేవిదంగా సెంటినరి కాలనిలోని కాంగ్రేస్,బిజేపి,బిఆర్ఎస్ కార్యాలయాల్లో,సింగరేణి జిఎం ఆర్జి3 కార్యాలయ ఆవరణలో జిఎం ఏపిఏ కే.వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా వేరువేరు కార్యాలయాల్లో సర్పంచులు,నాయకులు జెండా ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష,ఎందరో మహనీయుల ప్రాణ త్యాగం,కఠోర దీక్ష,కృషి,శ్రమ ఫలితం,ఆత్మబలిదానాల వలన మనం ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు.అమరుల ఆశయ సిద్ధాంతాలు,వారి ఆలోచన విధానాలను ముందుకు నడిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు.

# బాధిత కుటుంబానికి మంత్రి కేటీఆర్ భరోసా

## - దేశాయిపల్లెలో యువ రైతు బాల్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కేటీఆర్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లె గ్రామానికి చెందిన యువ రైతు బాల్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మంత్రి కేటీఆర్ శుక్రవారం పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. బాల్‌రెడ్డిది నిరుపేద కుటుంబమని, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని స్థానికులు తెలుపగా మంత్రి కేటీఆర్ బాల్‌రెడ్డి భార్యకు జిల్లెల్లలో ఉన్న వ్యవసాయ కళాశాలలో



ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబీకులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి కేటీఆర్ బాల్‌రెడ్డి కుటుంబీకులకు భరోసా కల్పించారు. మంత్రి వెంట టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానస, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కేటీఆర్

**తంగళపనల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో మంత్రి కేటీఆర్ నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించారు. స్థానిక ఎంపిటిసి పూర్మాని కనకలక్ష్మి లచ్చిరెడ్డిల కొడుకు రాజశేఖర్‌రెడ్డి, కోడలు శ్రీబిందులను మంత్రి ఆశీర్వదించి దీవించారు. ఇక్కడ మంత్రి కేటీఆర్‌తో స్థానికులు, సెల్ఫీలు ఫోటోలు దిగేందుకు ఎగబడ్డారు. మంత్రి కేటీఆర్ ప్రతిఒక్కరిని ఆప్యాయతతో పలకరించారు. ఇక్కడ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ఓదెలలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

## - రెపరెపలాడిన జాతీయ జెండాలు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినం పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. ఓదెల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె. రమేష్ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రేణుకాదేవి జెండాను ఆవిష్కరించారు. పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శహబజ్ ఖాన్, ఎంఆర్సీ భవనంలో ఎంఈవో రాజన్న, ఓదెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్



ఆకుల ఉదయదేవి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, పోత్కపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, ఇందుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంబాల సంధ్యారాణి, శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ జెండా ఆవిష్కరించారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో తెలంగాణ ఉద్యమకారులు సైతం జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ అమరవీరులకు జోహార్ నినాదాలు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో వాజీద్, పిఆర్ ఏఈ సమ్మిరెడ్డి, ఐకెపి ఏపిఎం లతా మంగేశ్వరి, డిప్యూటి తహశీల్దార్ అనిల్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రాజేందర్, నర్సింగం, మండల టిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు ఆకుల మహేందర్, బోడగుంట చిన్నస్వామి, ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, ఆలయ ఈవో బి. సదయ్య, ఆలయ కమిటి డైరెక్టర్లు డాక్టర్ రాజన్న, డాక్టర్ సతీష్, శ్రీకాంత్ గౌడ్, వెంకటస్వామి, మూడెత్తుల శ్రీనివాస్, కర్రె కుమార స్వామి, ఉప సర్పంచ్ కుమార్, నాయకులు పోలోజు రమేష్, వంగ రాయమల్లు, నర్సింగం, మహేందర్, మొగిళి కుమార్, శ్యామ్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో పండుగలా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పండుగల తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బండి రాజేశ్వరి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి, జమ్మికుంట పిఏసిఎస్ కార్యాలయంలో జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ అధికారులు, బిజెపి ఆధ్వర్యంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించి కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పించి గాంధీ విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, గూడపు సారంగపాణి, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, మొలుగూరి సదయ్య, కసుబోజుల వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, కార్యాలయ సిబ్బంది, సిఎల్ఆర్పీ, ఆర్‌పి లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ మండలంలో పర్యటన

## - పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి కేటీఆర్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలో మంత్రి కేటీఆర్ శుక్రవారం పర్యటించారు. మొదటగా అంకుశాపూర్ గ్రామ సర్పంచ్ కొయ్యడ ఎల్లవ్వ నాంపల్లిల కూతురు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా మంత్రి కేటీఆర్ వారి ఇంటికి వెళ్లి సర్పంచ్ దంపతులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. తర్వాత అంకిరెడ్డిపల్లి సర్పంచ్ ముచ్చంతుల గోపాల్‌రెడ్డి తల్లి మరణించగా వారిని పరామర్శించి ఓదార్చారు. అక్కడి నుండి నేరుగా దేశాయిపల్లె గ్రామ సర్పంచ్ బాలమల్లు తండ్రి కుంటయ్య ఇటీవల మరణించగా వారిని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం జిల్లెల్ల గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి విద్యుత్ షాక్‌తో మృతిచెందగా వారి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ శేఖర్‌రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఆయన వెంట టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానస, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు మంత్రి కేటీఆర్‌ను ఆహ్వానించిన మంత్రి గంగుల



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బస్వాపూర్‌లో మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మేయర్ సునీల్‌రావులు కలిసి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్‌ను 16, 17 తేదీల్లో కరీంనగర్‌లో దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని కోరగా 16వ తేదీన వస్తానని మంత్రి కేటీఆర్ వారికి తెలిపారు. ఇక్కడ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్



అన్వేష్ జెండా ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో కార్యనిర్వహణాధికారి కార్యాలయంపై ఈవో కృష్ణ ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. ఆర్టీసీ డిపోలో మేనేజర్ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలను జరిపారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో పండగ వాతావరణం కల్పించాయి.

# తెలంగాణ అభివృద్ధిలో సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి

**తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి**

**దేశానికే రోల్ మోడల్ తెలంగాణ**

**ప్రజాభాగస్వామ్యంతో జగిత్యాల జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపాము**

**ర్త్రాష షెడ్యూల్ కులాల అభివృద్ధి,మైనార్టీ,దివ్యాంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తొమ్మిదేండ్ల అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారథ్యంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్రషెడ్యూల్ కులాల అభివృద్ధి,మైనార్టీ,దివ్యాంగుల,వయోవృద్దుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయంలో ఆయన ప్రజలనుద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. తెలంగాణ, జగిత్యాలలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు.ప్రజాభాగస్వామ్యంతో జగిత్యా జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపామని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవరతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పోరాటాలు,త్యాగాలతో ప్రజాస్వామ్య పంథాలో సాగిన స్వరాష్ట్ర సాథన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ శుభాభివందనాలు ఈ సందర్భంగా ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరవీరులందరికీ ఘన నివాళులర్పిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను మనం ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,తొమ్మిదేళ్లలో సిఎం కెసిఆర్ అభివృద్ధిలోనూ, ప్రజాసంక్షేమంలోనూ, యావత్ దేశానికే ఆదర్శప్రాయంగా నిలిపారన్నారు.తెలంగాణ ఆచరిస్తుంది.దేశం అనుసరిస్తుంది.అని చెప్పుకునే స్థాయికి చేరుకున్నది ఇది రాష్ట్రం ప్రజలందరికీ గర్వకారణం అన్నారు.తెలంగాణ మోడల్ నేడు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్‌గా నిలిస్తూ మన్ననలు పొందుతున్నది.ఆర్థిక మాద్యం,కరోనా లాంటి సంక్షోభాలు ఎదురైనప్పటికీ తట్టుకొని తెలంగాణ బలియమైన ఆర్థిక శక్తిగా నిలబడగలిగింది.సంక్షోభ సమయాల్లోనూ సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను భారీ ఎత్తున నిరాటంకంగా అమలు చేయగలగడం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందన్నారు.గ్రామీణ,పట్టణ,నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ,సమగ్రాభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో జగిత్యాల జిల్లా తనకంటూ ప్రత్యేకత నిలుపుకుంటూ అన్ని రంగాలలో అంతకుముందెన్నడూ లేని విధంగా గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు.

### పండగలా వ్యవసాయం......

ప్రాథమిక రంగమైన వ్యవసాయ అభివృద్ధియే,ఇతర రంగాల అభివృద్ధికి ఆధారభూతంగా నిలుస్తుందని,సుసంపన్నమైన వ్యవసాయానికి ప్రతీకగా తెలంగాణ నేడు దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని తెలంగాణలో అమలవుతున్న విధంగా రైతు సంక్షేమ విధానాలు తమ రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని రైతులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్నారన్నారు.సంక్షోభంలో ఒకప్పుడు కూరుకుపోయి అల్లాడిన తెలంగాణ వ్యవసాయానికి తిరిగి జవజీవాలను అదించడంలోనూ,నిరాశ,నిస్పృహలతో కొట్టుమిట్టాడే రైతుల్లో తిరిగి ధైర్యాన్ని ఆత్మవిశ్వాన్ని నింపడంలోనూ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందన్నారు.ప్రభుత్వం చేసిన అసాధారణ కృషితో నాడు కరువు కాటకాలతో అలమటించిన తెలంగాణ నేడు సుజల,సుఫల,సస్యశ్యామల తెలంగాణగా అవతరించిందన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతుబంధు,రైతుభీమా,వ్యవసాయానికి 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్తు,రైతు రుణమాఫీ,చెరువుల పునరుద్దరణ,పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం,భారీ ప్రాజెక్టుల నిర్మాణం,సకాలంలో ఎరువులు,విత్తనాల పంపిణీ,కల్తీ విత్తనాల నియంత్రణ,వ్యవసాయ విస్తరణాధికారుల నియామకం,రైతు వేదికలు,పంట కల్లాల నిర్మాణం,రైతుబంధు సమితుల ఏర్పాటు,ఒకటా రెండా లెక్కకుమించిన అద్భుతమైన పథకాలను సంస్కరణాలను అమలులోకి తీసుకొచ్చారన్నారు.దుక్కి దున్నింది



మొదలుకొని పండిన ప్రతిగింజా కొనుగోలు చేసేదాకా అడుగడుగునా రైతన్నకు కొండంత అండగా ప్రభుత్వాన్ని నిలిపారన్నారు.

సాగు జలాలు,భూగర్భ జలాల లభ్యత పెరగడం వల్ల జగిత్యాల జిల్లాలో తెలంగాణ ఏర్పాటుకు ముందు 3 లక్షల 45 వేల ఎకరాలలో ఉన్న నికర సాగుభూమి కాస్త 2023 నాటికి 4 లక్షల 42 వేల ఎకరాలకు పెరిగిందన్నారు.రైతుబంధు పథకం ద్వారా జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 2 లక్షల 17 వేల 647మంది రైతులకు 1 వేయి 868 కోట్లు రూపాయలను ముందస్తు పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాలలో నేరుగా జమచేశామన్నారు.

### రైతు వేదికలు....

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో రైతు వేదికలను నిర్మించామని,తెలంగాణ ఏర్పాటుకు ముందు జిల్లాలో ఒక మండలానికి ఇద్దరు లేదా ముగ్గురు వ్యవసాయ విస్తరణ అధికారులు మాత్రమే ఉండేవారు.ప్రస్తుతం జిల్లాలోని 71 క్లస్టర్‌ల పరిధిలో రైతువేదికలను నిర్మించి,71 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి ద్వారా రైతులకు సాగు మెళకువలు,వ్యవసాయ నైపుణ్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

### విద్యుత్ రంగం.....

అన్ని రంగాలకు 24 గంటలతో పాటు నిరంతరాయంగా వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నా ఏకైక రాష్ట్రం తెలంగాణ,వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ కీర్తి నేడు దశదిశల వ్యాప్తించింది.తెలంగాణలో కరెంటు కోతలు పవర్ హాలిడేలకు శాశ్వత ముగింపునిచ్చి ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారన్నారు.జిల్లాలో ప్రతి సంవత్సరం రూ.605 కోట్లు వెచ్చించి వ్యవసాయ బావిలకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నామని,గత ఆర్థిక సంవత్సరంలో 232 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామ,ఇప్పటి వరకు 102 కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ బిగించామన్నారు.సౌభాగ్య స్కీం ద్వారా 4వేల 140 గృహ సర్వీసులకు,71 రైతు వేదికలకు విద్యుత్ సదుపాయం కల్పించామని,2 వేల 600 మంది నాయిబ్రాహ్మణులకు,1 వేయి 726 మంది రజక వృత్తుల వారికి కొత్త విద్యుత్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చి,నెలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు వాడుకోవడానికి రాయితీని కల్పిస్తున్నామని అన్నారు.

### మెట్టప్రాంతంలో జలసిరులు......

వేసవిలో సైతం మత్తడి దుంకుతూ అలుగెల్లుతున్న చెరువులు,ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా రిజర్వాయర్‌లకు వెళుతున్న నది జలాలు సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన అద్బుతాలను ఆవిష్కరిస్తున్నాయి.సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు సాగునీటి రంగంలో తీరని అన్యాయం జరిగిందన్నారు.బావులు,బోర్లు దిక్కయిపోయిన రైతాంగం అప్పుల బాధలతో ఆత్మహత్యలపాలైంది.పాడుబడిన ఇండ్లు,బీడు పడిన పొలాలతో ఈ ప్రాంతం బిక్క చచ్చి పోయింది.నేడు స్వరాష్ట్రంలో తెలంగాణ సాగునీటి రంగంలో స్వర్ణయుగాన్ని తలపిస్తుందన్నారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి లభ్యత సరిగా లేని కారణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు జగిత్యాల .జిల్లాలో సరైన ఆయకట్టుకు నీరు అందివ్వకపోయామని ప్రాజెక్టు నీటి ఉనికిని కూడా కోల్పోవాల్సి వచ్చిందన్నారు.

### రోళ్లవాగు ప్రాజెక్టు......

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రోళ్లవాగు ప్రాజెక్టు బీర్‌పూర్ మండల కేంద్రంలో నీటి నిలువ సామార్థాన్ని 0.25 టిఎంసి నుండి 1.00 టిఎంసిలకు పెంచుటకు 60 కోట్ల 24 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.నిర్మాణ దశలో కొన్ని మార్పులు,చేర్పులు జరగడం వలన నిర్మాణ వ్యయం అదనంగా 76 కోట్ల 54 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.రోళ్లవాగు ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయి.దీనివలన 20 వేల ఎకరాల ఆయకట్టు కొత్తగా సాగులోకి వస్తుందన్నారు.అలాగే ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని బోలి చెరువు నీటి నిల్వ సామార్థ్యం 0.175 టిఎంసి నుండి 0.350 టిఎంసికి పెంచడానికి 4 కోట్ల 88 లక్షలు మంజూరై,పనులు పూర్తి అయినవి.దీని వలన 5 వేల 44 ఎకరాలు ఆయకట్టు సాగులోకి వచ్చింది.

### పునరావాస పథకం (ఆర్ అండ్ ఆర్).......

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు గతంలో ఎవరైతే బాధితులు ఉన్నారో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేక చొరవ



తీసుకొని,ప్రత్యేక జీవో తెప్పించి ముంపు గ్రామాలైన రాంనూర్,కోటిలింగాల,మొక్కట్‌రావుపేట,తాళ్లకొత్తపేట,చెగ్యాం,గ్రామాలకు చెందిన 348 మంది లబ్దిదారులకు రెండు లక్షల చొప్పున మొత్తం 6 కోట్ల 96 లక్షల వన్‌టైం ఆర్థిక సహాయం అందించారు.శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ముంపు గ్రామమైన రాంనూర్ గ్రామానికి ప్రత్యేక జీవో తెప్పించి 53 మంది లబ్దిదారులకు 2 లక్షల రూపాయల చొప్పున మొత్తం 1 కోటి 6 లక్షల రూపాయలు వన్‌టైం ఆర్థిక సహాయం కింద అందజేయడం జరిగిందన్నారు.

### మిషన్ కాకతీయ......

కాకతీయుల నుండి అసఫ్ జాహీల దాకా నిర్మించి,పరిరక్షించిన చెరువులు సమైక్య రాష్ట్రంలో శిథిలమైపోయాయి.కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సారథిగా పగ్గాలు చేపట్టిన వెంటనే చెరువులు పునరుద్దరణ కోసం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రవేశపెట్టారు.ఈ పథకం గొప్ప ఫలితాలను ఇచ్చింది.చెరువులు బాగుపడడంతో నీటి నిల్ల సామార్థ్యం బాగా పెరిగింది.జిల్లాలో నాలుగు దశల కింద ఇప్పటి వరకు 67 కోట్ల 30 లక్షల రూపాయలతో 263 చెరువులు పనులు పూర్తయ్యాయని,జిల్లాలో 91 కోట్ల రూపాయలతో 35 చెక్ డ్యాంల నిర్మాణ పనులను చేపట్టగా వాటిలో ఇప్పటివరకు 13 పూర్తికాగా మిగితా పనులు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయన్నారు.

### పౌరసరఫరాలు......

జిల్లాలో ఆహారభద్రత పథకం ద్వారా 3 లక్షల 7 వేల 609 కుటుంబాల్లోని 8 లక్షల 85 వేల 619 మందికి చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నామని మంత్రి అన్నారు.వరిసాగు చేస్తున్న రైతన్నలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటూ వారు పండిస్తున్న ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు.

### డబుల్ బెడ్‌రూం ఇండ్లు.......

ఒకప్పుడు పేదలకు ప్రభుత్వం అందించే ఇండ్లు అగ్గిపెట్టెలను తలపించేవన,స్వరాష్ట్రంలో దేశంలో ఎక్కడాలేని విధంగా ఇండ్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.జగిత్యాల్లాకు మొత్తం 8 వేల 772 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరుకాగా వీటిలో 4 వేల 715 ఇండ్ల నిర్మాణం పూర్తిఅయ్యిందని అన్నారు.అలాగే ఇండ్లులేని నిరుపేదలకు సొంతజాగ ఉన్నట్లయితే రూ.3 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించే గృహలక్ష్మి కార్యక్రమాన్ని త్వరలో ప్రభుత్వం ప్రారంభించనున్నదని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

### తెలంగాణకు హరితహారం......

పర్యావరణ పరిరక్షణకు ప్రతి మానవుని విద్యుక్తధర్మంగా భావించే మన ముఖ్యమంత్రి తెలంగాణకు హరితహారం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టారు.తెలంగాణకు హరితహారం స్థాయిలో మరే రాష్ట్రంలోనూ మొక్కలు నాటే,కాపాడే కార్యక్రమం అమలు కావడం లేదంటే అతిశయోక్తి కాదని అన్నారు.రాష్ట్రంలో పురపాలక సంఘాలు,గ్రామ పంచాయతీలు తమ వార్షిక బడ్జెట్లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించి పచ్చదనం పెంపునకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నాయన్నారు.ఈ సంవత్సరం 1 వేయి హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ పునరుత్పత్తి పనులు ప్రతిపాదించడం జరిగిందన్నారు.

### గ్రామీణాభివృద్ధి శాఖ.......

పల్లెల అభివృద్దే దేశ అభివృద్ధి అని ముఖ్యమంత్రి కెసిఆర్ అభిప్రాయమని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఈ ఉద్దేశ్యంతోనే పరిపాలనకు మానవీయ పరిమళాలను అద్దుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి సింహభాగం నిదులను పేద ప్రజల కన్నీరు తుడవానికి వెచ్చిస్తుందని అన్నారు.మన అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రజాప్రతినిధులు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు.ఇదంతా సిఎం కెసిఆర్ కృషి వల్లనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉన్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఎమ్మెల్యేలు డా.సంజయ్ కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు,జిల్లా ఎస్పీ భాస్కర్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,సిబ్బంది,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ - కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని అన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వీరమనేని పరశురామ్ రావు, ఎన్ఎస్‌యుఐ జిల్లా జనరల్ ఎండి. ఇమ్రాన్, జిల్లా ఫిషర్ చైర్మన్ పింగిలి రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, చంచల శ్రీనివాస్, ధర్మారం సలీం, నామినేని రాజేశ్వర్ రావు, సుంకరి రమేష్, ఎండి. సలీం, చిట్యాల శంకర్, బుర్ర కుమార్, దొడ్డే నవీన్, మండా అశోక్ గౌడ్, పొన్నం చంద్రమౌళి, కొత్తపల్లి శంకర్, తిరుపతి, సమ్మయ్య, చిలువేరు రాజమౌళి, ప్రభుదాస్, మడిపల్లి అశోక్, మోట్లపల్లి సమ్మయ్య, అమ్మ సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో ఉత్సాహంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు



**మల్యాల, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు శుక్రవారం మల్యాల మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణలు జరిపి జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల పరిషత్ వద్ద ఎంపిపి మిట్టపల్లి విమల, మల్యాల మేజర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, కొండగట్టు దేవస్థానం కార్యాలయం వద్ద ఈవో వెంకటేష్, మల్యాల, పోతారం, నూకపల్లి సింగిల్ విండోల వద్ద చైర్మన్లు రామలింగారెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, జాతీయ జెండాలను ఎగురవేశారు. మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సంఘం నాయకులు గుడిసె రవి, లక్ష్మణ్, జెజ్జంకి చిన దుర్గయ్య, మొరంపల్లి గంగాధర్, శనిగరపు తిరుపతి ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముత్యంపేట గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ కొండపత్తిని త్రినాథుల ఆధ్వర్యంలో, అంతేకాకుండా బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన మునుగూరి నివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జీ మంద రవీందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు గణేష్, విగ్నేష్, ప్రణీత్, కిరణ్, రూపేష్, శ్రీకాంత్, విష్ణు, ఆదర్శ, గౌతం, రంజీత్, రాకేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ

**- మల్యాలలో సోనియా గాంధీ గుడి వద్ద పాలాభిషేకాలు**



**మల్యాల, ప్రభాత వార్త:**
తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఉద్యమంలో బలిదానాలను చూసి చలించి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారం అయిందని చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మేడిపల్లి సత్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద గల సోనియమ్మ గుడి వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ విగ్రహానికి పాలాభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆవిర్భావ దినోత్సవం జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ విజయ లక్ష్మి, మాజీ జడ్పిటిసి లక్ష్మణ్, మాజీ పార్టీ అధ్యక్షులు వెలమ లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ చారి, నాయకులు వీరభద్ర ప్రసాద్, గంగాధర్, ఇమామ్, లక్ష్మణ్, జలపతి రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చైర్మన్ రాజేశ్వర్ రావు రాధిక దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 1 నాటికి 9 ఏళ్లు పూర్తయి పదో సంవత్సరంలోకి అడుగు పెట్టి ఇవాళ 10వ పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 21 రోజుల పాటు 'తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను' ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటోంది. ఇందులో భాగంగా ఇల్లందకుంట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పావని, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి.మాధవి, మండల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిరుపతి, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో రజిత, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో కెడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తులసీదాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుల ఎన్నిక



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కమిటిని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కమిటి, యూత్ కమిటి, బిఆర్ఎస్ పార్టీ మహిళా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షునిగా గాజంగి వీరస్వామి, యూత్ కమిటి అధ్యక్షునిగా మారపల్లి హరిహసన్, బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా నల్ల కోమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, వార్డు కౌన్సిలర్ గాజుల భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పండుగ వాతావరణంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సుంకె దీవేన చేయుత



**చొప్పదండి ప్రభాతవార్త :**
చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ సతిమణి సుంకె దీవేన ఒక నిరుపేద కుటుంబానికి చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన మాచర్ల హిమబిందు భర్త మల్లేశం వారి ఇల్లు అకాల వర్షాలకు కూలిపోగా, ఈవిషయాన్ని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకే దీవేన కు తెలియజేయడంతో నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఎమ్మెల్యే సతీమణి సుంకే దీవేన తక్షన సహాయం క్రింద ఐదువేల రూపాయల నగదు 25 కిలోల బియ్యం అందించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు తెలుపగావారికి గృహలక్ష్మి పథకం ద్వారా డబుల్‌బెడ్‌రూమ్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మాచర్ల హిమబిందు అప్పులతో కొట్టుమిట్టాడుతున్న విషయం తెల్సుకుని స్పందించిన ఎమ్మెల్యే సతీమణి సుంకె దీవేనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద నర్సయ్య, లూకా తదితరులు పాల్గొన్నారు.

# అనతి కాలంలోనే దేశానికి ఆదర్శంగా తెలంగాణ

**- ప్రగతి పథంలో ఎరెస్టు శిఖరమంత ఎత్తున నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌దే**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ఏర్పాటు జరిగి 9 ఏళ్ల అనతి కాలంలోనే దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే చందర్ రామగుండం నియోజక వర్గంలో దశాబ్ది ప్రగతి యాత్రను ఒసిపి 5 ఆవరణలోని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జాతీయ జెండా ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి పథంలో తెలంగాణ దూసుకుపోతుందని, తెలంగాణను ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తున నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు. నాడు తెలంగాణలో ఆకలి చావులుండేవని, ప్రస్తుతం ప్రతీ గడపకు సంక్షేమం అందరూ ప్రజలందరూ చిరు నవ్వులతో జీవిస్తున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ పాలనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్షని అన్నారు. ఈసారి జరుగనున్న ఎన్నికల్లో కూడా మరోమారు బిఆర్ఎస్ గెలవడం, మళ్లీ ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ అయ్యి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని అన్నారు. స్వరాష్ట్ర పోరాటంలో రామగుండానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉందని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక రామగుండంను ప్రగతి పథంలో పరుగులు పెట్టించడం జరుగుతుందని అన్నారు. రామగుండానికి మరింత సేవ అందించే అవకాశాన్ని ప్రజలు కల్పించాలని కోరారు. కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, బాలరాజ్‌కుమార్, దొంత శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కొమ్ము వేణుగోపాల్, కన్నూరి సతీష్ కుమార్, కల్వచర్ల క్రిష్ణవేణి, కో ఆప్షన్ మెంబర్ వంగ శ్రీనివాస్, చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, జెవి రాజు, జాహిద్ పాషా, గండ్ర దామోదర్ రావు, కలువల సంజీవ్, నడిపల్లి మురళీధర్ రావు, తానపర్తి గోపాల్ రావు, బొడ్డు రవీందర్, గుంపుల ఓదెలు, జనగామ శ్రీనివాస్ గౌడ్, ఎడవెల్లి రాజిరెడ్డి, వడ్డెపల్లి శంకర్ తదితరులున్నారు.

# అమరుల ఆకాంక్ష, సకల జనుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం బిఆర్ఎస్ పాలనలో పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, తెలంగాణ అమరుల ఆకాంక్ష, సకల జనుల సంక్షేమం తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీనగర్‌లోని రీగల్ షూమార్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ గద్దెపై జాతీయ జెండాను ముఖ్య అతిథిగా హజరైన జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ ఆవిష్కరించారు. ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించి, సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల మనోభావాలను గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని అన్నారు. తెలంగాణ ఏర్పడితే నిరుద్యోగ సమస్య తీరుతుందని అనుకుంటే అది నిజం కాలేదని, తెలంగాణ వస్తే పేద వారి బతుకులు బాగుపడుతాయనుకుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. రాన ఉన్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని, అమరుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు నెలకు 25వేల రూపాయల పెన్షన్ ఇచ్చి గౌరవించుకుంటామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేవలం కాంగ్రెస్ పార్టీయే పని చేస్తుందని అన్నారు. బంగారు తెలంగాణ సాధన కోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహాంకాళి స్వామి, మంద రవి కుమార్, పెద్దెల్లి ప్రకాష్, ఎండి.ముస్తాఫా, తిప్పారపు శ్రీనివాస్, గాదం నందు తదితరులున్నారు.

# అట్టహాసంగా తెలంగాణ అవిర్బావ దినోత్సవ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ దశాబ్ద అవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మంథని పట్టణంలో అట్టహాసంగా తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ జాతీయ జెండావిష్కరణ చేశారు. అదేవిదంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వీరబ్రహ్మాచారి, తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ బండి ప్రకాశ్, సింగిల్‌విండో కార్యలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మండలపరిషత్తు కార్యాలయంలో ఎంపిపి కొండ శంకర్, బస్‌డిపోలో డిఎం శ్రీనివాస్, కెడిసిసి బ్యాంకులో మేనేజర్ దుమ్మని లక్ష్మణ్, పోలీసుస్టేషన్లో సిఐ సతీష్ జాతీయ జెండాలను అవిష్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, బిజెపి పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, బిఆర్ఎస్ జెండా వద్ద జడ్పీచైర్మన్ పుట్ట మధు జాతీయ పతాకాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, వివిధ పార్టీల నాయకులు సెగ్గెం రాజేశ్, ఏగోలపు శంకర్‌గౌడ్, నాంపల్లి రమేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్‌విండో, మార్కెట్ కమిటీ డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

తెలంగాణ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం టియుడబ్లు య్జె (ఐజెయు) యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆర్డీవో కార్యాలయం ఆవరణలో జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను ఆర్డీవో వీర బ్రహ్మాచారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొమురోజు చంద్రమోహన్, పోతరాజు సమ్మయ్య, పెండ్యాల రాంకుమార్, మంథని ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు అంకరి కుమార్‌తో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :


తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి దేవదాస్ రాష్ట్ర ప్రజలకు, రైతులకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ వీరవత్తిని కమలాకర్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు సత్తు వెంకట్‌రెడ్డి, పన్యాల ప్రమీల, సిఈవో నరేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్ యార్డులో ప్రజాప్రతినిధులను నిర్బంధించిన రైతులు

**- ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని నిరసన**

మంథని రూరల్ - ప్రభాతవార్త



తాము ఆరుగాలం కష్టపడి పండించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి నెలల తరబడి కావస్తున్న ప్రభుత్వం కొనుగోలు చేయకపోవటంతో అనేక విధాలుగా నష్టపోతున్నామని ఎన్నిసార్లు తాము ఆందోళన చేసినను పట్టించుకోవటం లేదని శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా విష్కరణకు వచ్చిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులను రైతులు నిర్బంధించి నిరసన వ్యక్తం చేశారు. మంథని మార్కెట్ కార్యాలయం లోపలికి జాతాయజెండా విష్కరణ చేయటానికి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, రైతుబంధు అద్యక్షుడు ఆకుల కిరణ్‌తో పాటు పలువురు కౌన్సిలర్ల, డైరక్టరు వెళ్లగా ప్రధాన గేట్‌ను మూసివేసి రైతులు తాళ: వేసి నిరసన తెలిపారు. తమకు న్యాయం జరిగేవరకు గేట్ తాళాలు తీసేది లేదని తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దాదాపు అరగంటసేపు ప్రజాప్రతినిధులను నిర్బందించగా వారు ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పటంతో రైతులు గేట్ తాళాలు తీసారు. కాగా ప్రజాప్రతినిధులను నిర్బంధించి నిరసన తెలుపటం ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

## అద్భుతమైన రీతిలో ప్రగతి పథంలో సింగరేణి

**- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తెలంగాణ ఆవిర్భావం తరువాత సిఎం కెసిఆర్ సారథ్యంలో సిఅండ్ఎండి ఎన్. శ్రీధర్ దిశా నిర్దేశంలో సింగరేణి సంస్థ అద్భుతమైన రీతిలో ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై యైటింక్లయిన్‌కాలనీలోని, షిర్కే బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి, జిఎం కార్యాలయంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. జాతీయ జెండాను ఎగురవేసి, సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి, అనంతరం కేక్ కట్ చేసి, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, అధికారులు మధుసూదన్, అబ్దుల్ సలీం, బచ్చ రవీందర్, ధనుంజయ, మురళీక్రిష్ణ, జి.రాజేంద్ర ప్రసాద్, ఎర్రన్న, వెంకట మోహన్, అనిల్ కుమార్, వేణుగోపాల్, వంశీధర్, సురేష్ బాబు, పివి.రమణ, ధనలక్ష్మి బాయి, చంద్ర రాజు, జె.సునీత, మండల శ్రీనివాస్ తదితరులున్నారు. వీరస్వామి, శిరీష, ప్రమీల, రేణుక, వెంకట సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తెలంగాణ ఉద్యమంలో అమరులకు నివాళులర్పించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు
- తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది
- టీయూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా



**వేములవాడ, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రత్యేక రాష్ర్టట ఏర్పాటు ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని టీయూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేములవాడ ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యుజే హెచ్143 ఆధ్వర్యంలో అంబారన్ని అంటేలా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు చేసిన ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ర్టటం ఏర్పడిన అనంతరం తెలంగాణ జర్నలిస్టుల సమాజానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు లక్ష రూపాయల తక్షణ ఆర్థికసాయం, కుటుంబానికి పెన్షన్, కరోనాతో మరణించిన జర్నలిస్టులకు రెండు లక్షల ఆర్థికసాయంతో పాటు పెన్షన్ సౌకర్యం, కరోనా వ్యాధితో ఇబ్బందులు పడిన జర్నలిస్టులకు ఆర్థికసాయం అందజేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మీడియా అకాడమీ దేశంలో ఆదర్శవంతంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ జర్నలిస్టులకు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది. బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలనికోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మీడియా అకాడమీ చేస్తున్న కృషిని అభినందించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం జర్నలిస్టులకు సంక్షేమంతో పాటు శిక్షణ అందిస్తున్నారన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సీనియర్ పాత్రికేయులు సయ్యద్ తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, మహమ్మద్ ఆజీమ్, కొలిపాక నర్సయ్య, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, బండి రజనీకాంత్, బండి శ్రీకాంత్, బండి హరీష్, అబ్బగొని రవీందర్, జితేందర్‌రావు, దుబ్బెటి ప్రవీణ్, బూర్ల ప్రదీస్, కృష్ణారెడ్డి, గంగాధర్, విష్ణులతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి దేవదాస్ రాష్ట్ర ప్రజలకు, రైతులకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ వీరవత్తిని కమలాకర్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు సత్తు వెంకట్‌రెడ్డి, పన్యాల ప్రమీల, సిఈవో నరేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో దినసరి కూలీ మృతి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వడదెబ్బతో దినసరి కూలి మృతిచెందిన ఘటన వేములవాడలో శుక్రవారం చోటుచేసుకుంది. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామానఇకి చెందిన గోనెల శంకర్(53) రోజువారి కూలీ కోసం వేములవాడకు శుక్రవారం ఉదయం చేరుకున్నాడు. కూలి పనిచేస్తుండగా మండుతున్న ఎండలకు వడదెబ్బతో కుప్పకూలిపోయాడు. గమనించిన సహచర కూలీలు వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శంకర్ మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య తిరుమల, కూతుర్లు శ్రావ్య, హర్షిణి ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని రూరల్ సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజ్యం, గ్రామ సర్పంచ్ సామ కవిత గ్రామస్తులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు ఎమ్మెల్యే రమేష్‌బాబుతో మాట్లాడి సంపూర్ణ సహకారం అందిస్తామని ఆకుల దేవరాజం తెలిపారు.

## తెలంగాణ ఇచ్చిన తెచ్చిన పార్టీ కాంగ్రెస్

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన, తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం ముందు కా ంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ అన్నారు. స్వరాష్ట్రం కోసం ఎంతో మంది విద్యార్థుల బలిదానాలను, అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకొని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, ముడికె చంద్రశేఖర్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, నూగూరి లక్ష్మీ నాగభూషణం, నాగుల విష్ణు ప్రసాద్, కొలకాని రాజు, చిలివేరి శ్రీనివాస్‌గౌడ్, లింగంపల్లి కిరణ్, అక్కనపల్లి నరేష్, తిరుపతి, పల్లపు రాజేందర్, మర్రిపల్లి రాజు, సాబీర్, దాడి మల్లేశం, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె బాటలో రేషన్ డీలర్లు

- నేటి నుంచి రేషన్ దుకాణాల బంద్
- ఆయా మండలాల అధ్యక్షులకు ఈ-పాస్ మిషన్లు అప్పగింత



**సిరిసిల్ల అర్బన్, ప్రభతవార్త :**
గత కొద్దిరోజులుగా రేషన్ డీలర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో నేటి నుండి సమ్మె బాట పడుతున్నట్లు రేషన్ డీలర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు రెడ్డిమల్ల హన్మాండ్లు మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ డీలర్లను చిన్నచూపు చూస్తుందని, కమిషన్ విషయంలో తాత్సారం చేయడంతో రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువులతో పాటు దుకాణం మెయింటెనెన్స్ ఖర్చులు కూడా భారీగా పెరిగాయని, సంబంధిత ఖర్చు రూమ్ కిరాయి, గుమాస్తాకు పోగా తమకు మిగిలేది కూరగాయలు కొనుక్కోవడానికి కూడా సరిపోవడం లేదన్నారు. కమిషన్ కాకుండా గౌరవ వేతనం ప్రకటించాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ చూపకపోవడంతోనే సమ్మె బాట పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రేషన్ డీలర్లతో ప్రమాణం చేశారు. దుకాణాలలోని ఈ-పాస్ మిషన్లు ఆయా మండల అధ్యక్షుల వద్ద ఉంచాలని సమ్మెను పటిష్టంగా చేపట్టాలని ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చేంత వరకు ఎవరూ కూడా భయపడవద్దని, పోస్తే దుకాణం, వస్తే కమిషన్ అనే నినాదంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆయా మండలాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తంగళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రదాత సోనియాగాంధీ అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను మరువవద్దని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా ప్రతి ఒక్కరూ నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల నరసింగంగౌడ్, మండల నాయకులు మోర లక్ష్మీరాజం, గుగ్గిల్ల శ్రీకాంత్, మచ్చ శ్రీనివాస్, పర్శరాములు, వాసు, సత్యనారాయణరెడ్డి, బాలు, భరత్‌గౌడ్, అల్వాల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాలను పురస్కరించుకొని తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పడగల మానస జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో లచ్చాలు, సూపరిండెంట్ విజయేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు,పాల్గొన్నారు.

# సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**చందుర్తి, ప్రభాతవార్త :**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీయేనని రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఇందిరాచౌక్‌లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకుంటున్నారని, అనేక మంది విద్యార్థులు



బలిదానాలు చేసుకుంటున్నారని ఆలోచించి అప్పటి ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది కాబట్టే నేడు దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు సోనియాగాంధీకి రుణపడి ఉన్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చి ఆ రుణాన్ని తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, పల్లి గంగాధర్, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, గంధం మనోజ్, తర్రె లింగం, సూర యాదయ్య, అక్కినపెల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, కట్కూరి దాసు, చెలుకల శ్రీనివాస్, అట్టపెల్లి మల్లేశం, ఇప్ప నరేష్, స్వర్గం పరందాములు, పుదారి మహిపాల్, భూక్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి దినోత్సవం, ఊరూరా చెరువుల పండగ కార్యక్రమంపై ఎమ్మెల్యే సమీక్ష



**వేములవాడ, ప్రభాతవార్త :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా జూన్ 7న సాగునీటి దినోత్సవం, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాలపై వేములవాడ శాసన సభ్యులు రమేష్‌బాబు ఇరిగేషన్ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతిని రైతులకు ప్రజలకు తెలియజేద్దామని సూచించారు. తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి, మిషన్ కాకతీయ ద్వారా గ్రామాల్లో పెరిగిన భూగర్భ జల సంపద, పెరిగిన పంట విస్తీర్ణం, ఉత్పత్తి, మత ్స్య సంపద తెలియజేయాలని సూచించారు. మూలవాగుపై 12 చెక్ డ్యాం నిర్మాణం ద్వారా నీటి లభ్యత, 365 రోజులు నిండు కుండలా వున్న గుడి చెరువు ప్రాధాన్యత, ఇలా అన్ని రకాల చెరువుల అభివృద్ధిపై రైతులకు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమీక్షలో ఆర్‌డివో పవన్ కుమార్, వేములవాడ దేవస్థానం ఈవో కృష్ణప్రసాద్, ఇరిగేషన్ ఈఈలు సుమతిదేవి, అమరేందర్‌రెడ్డి, సంతు ప్రకాష్, జగన్, దేవస్థానం ఈఈ రాజేశం పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ



– కాంగ్రెస్ మండల శాఖ అద్యక్షుల ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అదినాయకురాలు సోనియాగాంధీ ఇచ్చిందని కాంగ్రెస్ మండల శాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లను పంపిణిచేశారు. ఈ సందర్బంగా వారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 సంవత్సరాల కల నెర వేర్చిన సోనియాగాందీకి తెలంగాణ సమాజం ఎప్పటికి రుణపడి ఉంటుందని అన్నారు. వందల మంది అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన స్వరాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగు యువత, ఉద్యోగులు, రైతులతోపాటు సబ్బండ వర్ణాల ప్రజలు సంతోషంగా లేరని అన్నారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణలో నియంతృత్వ పోక డలతో రాజ్యమేలుతున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు ఎల్లాల ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, నాయకులు జక్కుల అనిల్ కుమార్, సోమిడి శ్రీనివాస్, గోల్లె సంపత్, జాడి రాజు, సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జనార్ధన్, దుర్గం చరణ్‌తేజ్, పిట్టల శ్రీనివాస్, ఈర్ల స్వామి ,తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణాను ప్రసాదించిన దేవత సోనియాగాంధీ



**చొప్పదండి ప్రభాతవార్త:**
తెలంగాణాను ప్రసాదించిన దేవత సోనియాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్బంగా జెండా ఎగరవేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజల పోరాటం విద్యార్థుల ఆత్మ బలిదానాలతో చలించిపోయిన సొనియాగాందీ తెలంగాణను ఇచ్చారని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ పార్లమెంట్‌లో కోట్లాడి తెలంగాణ సాధనకు కృషి చేశారని అన్నారు. కెసిఆర్ ఉద్యమాన్ని అంటుపెట్టుకుని ఎన్ఆర్ఐ ల దగ్గర, ఆంద్ర వ్యాపారుల దగ్గర కోట్ల విరాళాలు వసూలు చేశారని దొంగ నిరహారదీక్షతో ప్రజలను మభ్యపెట్టిన కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్ర ప్రజలకు నిధులు, ఉద్యోగాలు, నియామకాలు అంటూ అబద్ధం చెప్పారని అన్నారు. రానున్నది కాంగ్రెస్ పార్టేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబోజి సునిల్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, కదారి శంకర్, నిజానపురం చందు, మావురం రాములు, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, అజయ్, తిరుపతి, పాల్గోన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

**రామడుగు ప్రభాతవార్త:**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపికలిగేటి కవిత లక్ష్మణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం కీలకపాత్ర పోషించిన తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆధార అభిమానాలు చురగొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భాస్కర్‌రావు, ఎంపిటిసిలు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో రాణించాలి

– బిఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి




**చందుర్తి, ప్రభాతవార్త :**
గ్రామీణ యువత క్రీడల్లో మరింత రాణించాలని క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని బిఆర్ఎస్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన ఏనుగు మనోహర్‌రెడ్డి అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో యునైటెడ్ స్పోర్ట్ ్స ఆధ్వర్యంలో మూడపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శుక్రవారం మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన జట్లకు చిలుక కొండయ్య స్మారకార్థం మనీ ప్రైజ్‌ను చిలుక అంజిబాబు అందజేశారు. ప్రథమ బహుమతి మూడపల్లికి రూ. 4 వేలు షీల్డ్, అన్నారం జట్టుకు 2 వేలు షీల్డ్‌ను మనోహర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో గ్రామ సర్పంచి చిలుక అంజిబాబు క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక అంజిబాబు, కోరెం సింగిల్విండో చైర్మన్ కిషన్‌రెడ్డి, నాయకులు మ్యాకల ఎల్లయ్య, సిరికొండ శ్రీనివాస్, బైరగోని రమేష్ పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ఆవిర్భావ సంబరాలు



**చందుర్తి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు చందుర్తి మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని పార్టీలు జాతీయ జెండాలు ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండలశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో సిఐ కిరణ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మజీద్, సింగిల్విండో కార్యాలయంలో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ శ్రీనివాసరావు, బిజెపి మండల అధ్యక్షులు సిరికొండ రాకేష్ జెండాను ఎగురవేశారు. టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య జెండా ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పులి సత్యంగౌడ్, గొట్టె ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలో, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు మండల తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మున్సిపాలిటి, జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటి, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం, పలు రాజకీయ పార్టీల ఆద్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు పాల్గోన్నారు.

# సిఎం కెసిఆర్ పాలనలో ప్రతీ ఒక్కరిలో చిరునవ్వులు

## - 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సీమాంధ్రుల పాలనలో కన్నీళ్లు పెట్టిన తెలంగాణ ప్రాంత ప్రజలు, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ పాలనలో ప్రతీ ఒక్కరిలో చిరునవ్వులు నిండాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 46వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ మహిళా భవన్ వద్ద వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జాతీయ జెండాను ఆ విష్కరించారు. అనంతరం సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం జరిగిన తరహాలో అభివృద్ధి కూడా జరుగుతుందని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగని ప్రాంతం, సంక్షేమ పథకం అందని గడప లేదని, అది సిఎం కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు ఇక్కడి పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకోవడంతో దేశానికే తెలంగాణ మార్గదర్శిగా నిలుస్తుందని, ఈ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. ఇలాంటి పాలన దేశంలోని మరేతర రాష్ట్రంలో దొరకదని, అందుకే మళ్లీ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను




గెలిపించి, కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎక్కిరాల శ్రీలత, గణపురం శ్రీధర్, మండిపల్లి తిరుపతి, ఎక్కిరాల జలపతి, రాయమల్లు, చిప్పకుర్తి తిరుపతి, దాసరి రాజయ్య, రత్నం వాణి, సరిత, రమణ, సరోజన, పొన్నం కిషన్, బత్తుల ఓదెలు, మల్లెత్తుల లక్ష్మణ్, తాటిపల్లి శ్రీను, ఒడిల్లి మహేందర్, పైడిపల్లి కొమురయ్య, జంగరాజు కుమార్, ముస్కె రవి, తన్నీరు శ్రీనివాస్, పులిగోర్ల నర్సయ్య తదితరులున్నారు.

# ఘనంగా ప్రారంభమైన తెలంగాణ దశాబ్ధి వేడుకలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి వేడుకలు పాలకుర్తి మండలంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, 21 రోజుల పాటు జరిగే సంబురాలకు అంకురార్పణ చేశారు. అలాగే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు కూడా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అలాగే అన్ని పాఠశాలల్లో కూడా జాతీయ పతాకాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించారు. కన్నాల టోల్ గేట్ యాజమాన్యం కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించింది. పాలకుర్తి తహశీల్దార్ జె.సునీత తన సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ఏర్పాటు ఉత్సవాల్లో అందరూ భాగస్వామ్యులం కావడం సంతోష కరమని ఆమె



అభిప్రాయ పడ్డారు. అనంతరం సిబ్బందితో కలిసి స్వీట్లు పంచుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# నేడు పాలకుర్తి రైతు వేదిక రైతు దినోత్సవ సంబురాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి రైతు వేదికలో శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. పాలకుర్తి రైతు వేదికతోపాటు పుట్నూర్, కుక్కలగుడూర్ రైతు వేదికల్లో కూడా ఈ రైతు దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. పాలకుర్తిలో జరిగే రైతు దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తోపాటు ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి హాజరు కానున్నారు. పుట్నూర్‌లో జరిగే వేడుకలకు వైస్ ఎంపిపి ఎర్రం స్వామి హాజరు కానున్నారు. కుక్కలగుడూర్‌లో జరిగే కార్యక్రమానికి జిల్లా ప్రాదేశిక సభ్యురాలు సంధ్య హాజరు కానున్నారు. ప్రతీ క్లస్టర్‌లో నాలుగు గ్రామాలకు చెందిన రైతులు ఈ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన పథకాలపై అధికారులు వివరించనున్నారు. రైతు బంధు, రైతు బీమాతోపాటు ఇతర రైతులకు సంబంధించిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వం అందించిన చేయూతను ఈ సందర్భంగా వివరించనున్నారు. పాలకుర్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద ముందుగా నాలుగు గ్రామాలకు చెందిన రైతులందరూ సమావేశం కానున్నారు. అక్కడ నుంచి ర్యాలీగా ట్రాక్టర్ల మీద, ఎడ్ల బండ్ల ద్వారా రైతువేదికలకు చేరుకోనున్నారు. ఈ



సందర్భంగా రైతు వేదికలను అందంగా అలంకరించారు. వచ్చని తోరణాలతోపాటు అరటి బోదలతో రైతు వేదికలు చూడముచ్చటగా కనిపిస్తున్నాయి. రైతు వేదికల ముందు రంగవల్లులతో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం అనంతరం అన్ని రైతు వేదికల వద్ద సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు.

## రక్తదాతలకు సర్టిఫికేట్లు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన దాతలను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అభినందించారు. ఈ మేరకు మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా రక్తదాతలకు ఆయన శుక్రవారం సర్టిఫికేట్లను అందజేసి, అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. యువత సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం మండల యూత్ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, నాయకులు గాదం శ్రీనివాస్, కోల విజయ్ కుమార్ గౌడ్, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ శుక్రవారం జెండాఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈమేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల సహకారంతో జూన్ 2 నుండి 22వరకు దశాబ్ది ఉత్సవాలు ఒక పండుగలా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. ఇట్టి దశాబ్ది ఉత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు, మున్సిపల్ స్టాఫ్, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బిజెపి కృషి చేసింది

## -బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం తెలంగాణ చిన్నమ్మగా పేరుగాంచిన సుష్మా స్వరాజ్ మద్దతు పలకడంతోనే తెలంగాణ బిల్లు ఆమోదం చేసుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బిజెపి ఎంతో కృషి చేసిందని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బిజెపి మాజీ ఎమ్మెల్యే దాము నివాస ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరులను టిఆర్ఎస్ పార్టీ సిఎం కెసిఆర్ మరిచిపోయి తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ద్రోహం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంత్‌చారి ఆత్మహుతికి పాల్పడితే ఆయన కుటుంబానికి సిఎం కెసిఆర్ చేసింది ఏమి లేదని అట్టి విషయం తెలంగాణ ప్రజలందరికి తెలుసునని వారే కెసిఆర్‌కు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, రాష్ట్ర బిజెపి నాయకులు సొంబారి ప్రభాకర్, గుంటుక సదాశివ్, నాయకులు జెఎన్.సునీత, చెట్లపల్లి మీనా, పుదరి నిశంత్, దొనికెల నవీన్, ఇల్లెందుల కృష్ణమావారి, కొల్లెపు శ్రీనివాస్, నరేంధర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజరెడ్డి, ఆనంద్, రఘు, లావణ్య, ఆనంద్, నరేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ యువకుల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారునికి ఘన సన్మానం


మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని గ్రామంలో జాతీయ గీతాన్ని ఆలపించి శుక్రవారం సంబురాలు జరిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమ కారుడు ముదాం శ్రీనివాస్‌ని గ్రామానికి చెందిన యువకులు, గ్రామస్తులు శాలువతో ఘన సన్మానం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జగ్గాసాగర్ గ్రామం క్రియాశీలకంగా వ్యవహరించిందని ఉద్యమ చరిత్రని గుర్తుకు చేసుకున్నారు. సిఎం కెసిఆర్ ఉద్యమ సమయంలో జగ్గాసాగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత జగ్గాసాగర్‌కు వస్తా అని మాట ఇచ్చారాని సిఎం కెసిఆర్ మరోసారి గ్రామాన్ని సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఇల్లెందుల శ్రీనివాస్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బోగ గంగాధర్, గడ్డం శివ, జలంధర్, రమేష్, శ్రీనివాస్, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం బూరహాన్‌మియాపేట గ్రామంలో శుక్రవారం 10 లక్షల ఎస్‌డిఎఫ్ 86000 వేల ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ నిధులతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజి నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక



రాజనరసయ్య, పిఎసిఎస్ చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మాడకొండల్‌రెడ్డి,సర్పంచి కొండయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు రాజాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలోని నాగారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బూడిద మల్లేశ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచటంతో పాటు విద్యాప్రమాణాలను పెంచుటకు కృషిచేయాలన్నారు. వరిధాన్యం కొనుగోలు విషయంలో జిల్లావిజిలెన్స్ అధికారులతో మాట్లాడి నాగారం గ్రామ రైతులకు న్యాయం చేసేవిధంగా చూశామన్నారు. అదేవిధంగా నాగారం గ్రామ రైతులకు సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతులకు డబ్బులు పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సారెస్పీ కాలువద్వార బొట్లకుంటకు నీరు వచ్చే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏఇఓ స్రవంతి, ప్రభుత్వపాఠశాల ప్రధానోపాద్యాయుడు రాజశేఖర్, వివోఏ శశికళ, అంగన్‌వాడీ వర్కర్లు,



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల వద్ద తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం జాతీయా పతాకాన్ని అవిష్కరించారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణ చైతన్య, మార్కెట్ కమిటి కార్యాలయంలో చైర్మన్ లోక నిర్మల, సహకార సంఘాలలో ఆయా సంఘాల అధ్యక్షులు వోరుగంటి రమణరావు, మంత్రి వేణుగోపాల్, కర్ర భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి జెండాను అవిష్కరించారు. ఈ కారక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, వైధ్యాధికారులు ప్రణయ్, విక్రమ్, ఎస్ఐ కూమారస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న తెలంగాణ పోలీస్ వ్యవస్థ

## - గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

దేశంలోనే అత్యాధునిక సాంకేతికతను తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఉపయోగిస్తున్నదని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం సుదీర్ఘంగా పోరాటం చేసి ఎందరో త్యాగధనుల ఫలితం తెలంగాణ అవతరణ అని, వారిని ఎప్పుడూ స్మరిస్తూ ఉండాలని అన్నారు. పోలీసులు నిరంతరం శాంతి భద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజలకు రక్షణ కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఎందరో వీరజవాన్లు సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి



ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను తెలుసుకొని చట్ట పరిధిలో పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ కళాధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రతీ ఒక్క తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన గొప్ప సందర్భం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రతీ ఒక్క తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన గొప్ప సందర్భం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద పాత మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆమె జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరుగనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ నేతృత్వంలో పది ఏళ్లలో జరిగిన అభివృద్ధికి అద్దం పడుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరులైన వీరులకు ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో మున్సిపల్ పరిధిలో మరింత అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్‌లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీనియర్ కార్మికుడు కొంకటి పోశంతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు. సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో జరిగే వేడుకలకు అందరినీ ఆహ్వానించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కేవలం టిబిజికెఎస్‌నే ఆహ్వానించి, జాతీయ. సంఘాలను విస్మరించడం పట్ల ఆయన ఖండించారు. కార్యక్రమంలో నాయకులు గునిగంటి వెంకటస్వామి గౌడ్, సయ్యద్ సలీం, పల్లెర్ల చంద్రయ్య గౌడ్, సయ్యద్ ఆరీఫ్, రేణికుంట్ల



శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్, బాపు, కావేటి పాండు, ఆంటోని దాస్, కొప్పుల సంజీవ్ కుమార్, యాదగిరి తదితరులున్నారు.

# తెలంగాణ అమరులకు జర్నలిస్టుల నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు జర్నలిస్టులు నివాళి అర్పించారు. పెద్దపల్లిలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద టియుడబ్ల్యూజె - ఐజెయు జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఆరెల్లి మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, ఎబిఎన్ సీనియర్ వీడియో జర్నలిస్ట్ కుమార్ యాదవ్, దుర్గం నగేష్



పుష్పాంజలి ఘటించారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఉద్యమానికి ఊపిరి పోసిన సింగరేణి కార్మికులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ నాయకత్వంలో అప్పుడు జరిగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సకల జనుల సమ్మెతో సింగరేణి ఉద్యమానికి ఊపిరి పోసిన ఘనత సింగరేణి కార్మికులదని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రాన్ని, సింగరేణి సంస్థను సిఎం కెసిఆర్ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో, టిబిజికెఎస్ కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, మండల కేంద్రంలో బిఆర్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వరంధన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బేతి రాములు, సింగల్ విండో కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను చేపట్టారు.



# అభివృద్ధిలో అగ్రగామిగా, దేశానికి ఆదర్శంగా తెలంగాణ

**- నిర్మాణాత్మకమైన ఆలోచనతో పారదర్శకంగా ప్రభుత్వ పాలన**
**- బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ**
**- గ్రామాల స్వరూపం మార్చేసిన పల్లె ప్రగతి**
**- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్**
**- ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అభివృద్ధిలో అగ్రగామిగా, దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు పెద్దపల్లి జిల్లాకు వచ్చిన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో గల అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముందుగా ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పెద్దపల్లి జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ తన సందేశం అందించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం, పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఉద్యమ నాయకుడే ప్రభుత్వ పాలన చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని గత 9 సంవత్సరాలుగా అభివృద్ధిలో అగ్రగామిగా, దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. మానవీయ ధృక్పథం, నిరాణాత్మకమైన ఆలోచనతో పారదర్శకంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. సంక్షోభంలో కూరుకొని అల్లాడిన తెలంగాణ వ్యవసాయానికి తిరిగి జవజీవాలను అందించడంలోనూ, నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడే రైతులలో తిరిగి ధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని నింపడంలో ప్రభుత్వం సఫలీ కృతమైందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సంపద పెంచడం, పెరిగిన సంపాదన పేదల సంక్షేమానికి ఉపయోగించే దిశగా దేశానికే సంబండ వర్గాల సంక్షత్రుంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రతి కార్యాచరణ అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ వైద్య, విద్య వ్యవస్థలపై ఉన్న అపనమ్మకాలను పూర్తిగా తొలగించి ప్రజలలో విశ్వాసం కలిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నామని అన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో జిల్లాలో గ్రామాలు, పట్టణాల స్వరూపం పూర్తిగా మారిపోయిందని, పారిశుద్ధ్యం, పచ్చదనం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ప్రజలకు కనీస మౌళిక వసతులు కల్పించడం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో జిల్లా ముందు వరుసలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయంలో శాంతి భద్రతల పట్ల అనేక సందేహాలు, అపోహాలు ఉన్నాయని, వాటిని పటాపంచలు చేస్తూ పటిష్టంగా శాంతి భద్రతలను నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం విద్యా శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వైద్య శాఖ, డిఆర్‌డిఓ, జిల్లా సంక్షేమ శాఖ, విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పానటు చేసిన ప్రదర్శనలను శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్, జడ్పి చైర్మన్ జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో డిఐజి రమేష్, కలెక్టర్ డాక్టర్ సంగీతీ సత్యనారాయణ, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రామగుండం ఎ మ్మెల్యే కోరుకంటి చందర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి వైభవ్ గైక్వాడ్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఆర్‌డిఓలు వెంకట మాధవ రావు, కె. వీరబ్రహ్మాచారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, కలెక్టరేట్ ఎఓ కెవై ప్రసాద్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులున్నారు.







## సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చింది

**-ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ ఇచ్చిన సోనియగాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి రెండు సార్లు అదికారంలోకి వచ్చిన టిఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు బుద్దిచెప్పి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేవిధంగా ప్రతి ఒక్కరు నిర్ణయించుకోవాలని ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు అన్నారు. శుక్రవారం తెలంగాణ అవిర్బావ దినోత్సవం సందర్భంగా మంథని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఇచ్చిన సోనిగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఎంతోమంది ప్రాణత్యాగాలతో ఏర్పడిందన్నారు. అనాడు సోనియాగాంధీ నిర్ణయం మేరకే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పెండ్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు చొప్పరి సదానందం, డండు రమేశ్, జంజర్ల శేఖర్, శశిభూషణ్‌కాచే, ఎరుకల ప్రవీణ్, పేరవేన లింగయ్యయాదవ్, మంథని సత్యం, ఒడ్నాల శ్రీనివాస్, భండారి ప్రసాద్, అయేషా ఫాతిమా, మార్కాక నిహారిక, లైశెట్టి రజిత, పోలు రజిత శివతో పాటు మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వైద్య బృందాన్ని అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



కాయ కల్ప అవార్డులను సాధించిన నేపథ్యంలో వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అభినందించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలిసిన వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ కాయ కల్ప అవార్డులు సాధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ఉన్న 150 పడకల జిల్లా ఆసుపత్రి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కాయకల్ప అవార్డులకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అవార్డుల సాధన కోసం కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ఇదే స్ఫూర్తిగా కొనసాగాలని, జిల్లాలోని ఇతర ఆసుపత్రులలో సైతం మంచి విధానాలను అమలు దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డిసిహెచ్ఎస్ డాక్టర్ కె. శ్రీధర్ జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, సుల్తానాబాద్ కమిటీ హెల్త్ సెంటర్ సూపరింటె ండెంట్ డాక్టర్ రమాదేవి, క్వాలిటీ మెనేజర్ అనిల్ తదితరులున్నారు.





